http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శుక్రవారం 21 నవంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 8 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad



## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828


# రాష్ట్రం గజగజ



- బంగాళాఖాతంలో మళ్లీ అల్పపీడనం!
- సాయంత్రం 5 గంటలు అయ్యిందంటే చాలు రాష్ట్రం మొత్తం చలితో గజగజా
- ఈదురుగాలులు వీస్తుండటంతో చలి తీవ్రత
- రాబోయే రోజుల్లో మరింత పెరగనున్న చలి
- 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం
- 24 నాటికి వాయుగుండంగా మారే ఛాన్స్
- కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు నుండి మూడు డిగ్రీలు తక్కువగా నమోదవుతాయని వెల్లడి

హైదరాబాద్

ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఈ నెల 22న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. తదుపరి 48 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశలో కదులుతూ మరింత బలపడి ఈ నెల 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. రాబోయే 48 గంటల్లో ఈ వాయుగుండం పశ్చిమ వాయువ్య దిశలో కదిలి మరింత బలపడి నైరుతి బంగాళాఖాతం - మిగతా3లో



## భారత వాయుసేన స్వరూపాన్నే మార్చే ప్రతిపాదన

- పుతిన్ పర్యటనకు ముందు రష్యా కీలక అడుగు
- భారత్‌కు రష్యా నుంచి కీలక సైనిక ఆఫర్
- సుఖోయ్-57 స్టెల్త్ ఫైటర్ జెట్ టెక్నాలజీ బదిలీకి సంసిద్ధత
- పుతిన్ భారత పర్యటనకు ముందే కీలక పరిణామం

## పంచాయతీ రాజ్ శాఖలో ఉద్యోగులకు పదోన్నతులు

- రేవంత్ సర్కార్ కీలక ఉత్తర్వులు
- ఏడేళ్ల తర్వాత కార్యదర్శులకు సూపరింటెండెంట్లుగా ప్రమోషన్
- ఒకేసారి 130 మంది సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతి
- ప్రభుత్వ నిర్ణయంపై ఉద్యోగ సంఘాల హర్షం
- ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని వినతి

హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులకు శుభవార్త అందించింది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతుల ఫైల్‌కు మోక్షం కల్పిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో సుమారు 140 మందికి పైగా ఉద్యోగులకు ప్రయోజనం చేకూరింది. వివరాల్లోకి వెళితే.. రాష్ట్రంలోని గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులకు - మిగతా3లో



## రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించడం తగదు

- 'బిల్లుల' అంశంపై సుప్రీం కీలక తీర్పు
- గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి.
- గవర్నర్ల విధుల నిర్వహణ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు
- కానీ, కారణం లేకుండా దీర్ఘకాలంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచిన సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహరించొచ్చు
- కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడి



## అల్ ఫలాహ్ వర్సిటీ వ్యవస్థాపకుడిపై మరో ఫ్రాడ్ కేసు

- టెర్రర్ ఫండింగ్‌తో సంబంధాలు
- టెర్రర్ ఫండింగ్ కేసులో అల్ ఫలాహ్ వర్సిటీ వ్యవస్థాపకుడు జావేద్ అరెస్ట్
- నకిలీ అక్రిడిటేషన్‌తో రూ.415 కోట్లు వసూలు చేశారని ఈడీ ఆరోపణ
- తాజాగా భోపాల్‌లో రూ.2 కోట్ల మోసం కేసు నమోదు
- 24 ఏళ్ల నాటి చిట్ ఫండ్ కేసులోనూ నిందితుడిగా సిద్ధిఖీ
- డిసెంబర్ 1 వరకు ఈడీ కస్టడీకి జావేద్ సిద్ధిఖీ

# కడియం, దానంకు స్పీకర్ మళ్లీ నోటీసులు




- అనర్హత పిటిషన్లపై అఫిడవిట్ దాఖలు చేయాలని స్పీకర్ స్పష్టం
- కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లకు స్పీకర్ ప్రసాద్ కుమార్ మరోసారి నోటీసులు
- తక్షణమే అఫిడవిట్ దాఖలు చేయాలని పేర్కొన్న స్పీకర్
- ఈరోజుతో 8 మంది ఎమ్మెల్యేల పిటిషన్లపై పూర్తి కానున్న విచారణ
- ఈ నేపథ్యంలో ఇద్దరికి మరోసారి నోటీసులు జారీ చేసిన స్పీకర్

హైదరాబాద్

తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. తాజాగా ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లకు స్పీకర్ మరోసారి నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా అనర్హత పిటిషన్లపై అఫిడవిట్ దాఖలు చేయాలని స్పీకర్ స్పష్టం చేశారు. అయితే, గతంలో ఇచ్చిన నోటీసుకు ఆయన సమాధానం ఇవ్వడానికి సమయం కావాలని కోరడంతో దానం నాగేందర్ మరో నోటీసును స్పీకర్ నుంచి అందుకోబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి - మిగతా3లో

# వారంలో షెడ్యూల్




- సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడంటే..?
- తెలంగాణలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం సిద్ధం
- వారం రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు సన్నాహాలు
- ఈ పంచాయతీ ఎన్నికలను మొత్తం మూడు దశల్లో నిర్వహించేందుకు ఎస్ఈసీ ప్రణాళికలు
- డిసెంబర్ 15 నుంచి డిసెంబర్ 20లోపు ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

హైదరాబాద్

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం సిద్ధమైంది. వారం రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఈ పంచాయతీ ఎన్నికలను మొత్తం మూడు దశల్లో నిర్వహించేందుకు ఎస్ఈసీ ప్రణాళికలు రూపొందించింది. డిసెంబర్ 10 నుంచి డిసెంబర్ 20లోపు ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అంటే డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై ఎలక్షన్ కమిషన్ తాజాగా జిల్లా కలెక్టర్లతో సమావేశం నిర్వహించింది. ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా, ఎటువంటి లోపాలు లేకుండా చేపట్టాలని కలెక్టర్లకు ఈ సందర్భంగా కఠిన సూచనలు జారీ చేసింది. ఇటీవలే కేబినెట్ భేటీలో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ప్రజాపాలన వారోత్సవాలు పూర్తయిన - మిగతా3లో



## ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్

- హాజరైన మోదీ, చంద్రబాబు
- పాట్నాలో జరిగిన ప్రమాణస్వీకార కార్యక్రమం
- నితీశ్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం
- సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హాలకు ఉప ముఖ్యమంత్రి పదవులు

# కేటీఆర్‌కు బిగ్ షాక్



- కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి
- ఈ-కారు రేసు కేసులో కేటీఆర్‌పై ఛార్జ్‌షీట్ వేసేందుకు ఏసీబీకి గవర్నర్ అనుమతి
- కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి కోరుతూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం లేఖ
- ఫార్ములా ఈ-కారు రేసులో క్విడ్ ప్రోకో జరిగినట్టు ఏసీబీ నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే.

హైదరాబాద్

తెలంగాణలో ఫార్ములా ఈ-కారు రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇచ్చారు. దీంతో, ఈ-కారు రేసు కేసులో కేటీఆర్‌పై ఛార్జ్‌షీట్ వేసేందుకు ఏసీబీకి గవర్నర్ అనుమతి లభించినట్టు అయ్యింది. అయితే, కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ అనుమతి కోరుతూ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ఈ నేపథ్యంలో తాజాగా గవర్నర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. కాగా, ఫార్ములా ఈ-కారు రేసులో క్విడ్ ప్రోకో జరిగినట్టు ఏసీబీ - మిగతా3లో

# రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించడం తగదు



**ఢిల్లీ:** రాష్ట్రాల శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులకు సమ్మతి తెలిపే అంశంలో సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు న్యాయస్థానం గడువు విధించడంపై దేశ ప్రథమ పౌరురాలు ద్రౌపదీ ముర్ము సంధించిన ప్రశ్నల (ప్రెసిడెన్షియల్ రిఫరెన్స్)పై అత్యున్నత న్యాయస్థానం సమాధానమిచ్చింది. పెండింగ్ బిల్లుల ఆమోదం కోసం రాష్ట్రపతి, గవర్నర్లకు గడువును విధించడం తగదని సీజేఐ జస్టిస్ బి.ఆర్.గవాయ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంచేసింది. అయితే, కారణం చెప్పకుండా గవర్నర్లు బిల్లులను వెనక్కి పంపలేరని వెల్లడించింది. ఈ మేరకు దీనిపై గతంలో ద్విసభ్య ధర్మాసనం ఇచ్చిన తీర్పును సీజేఐ ధర్మాసనం పక్కనబెట్టింది.

**సుప్రీం తీర్పులో కీలక అంశాలివే..**

గవర్నర్‌కు రాజ్యాంగపరంగా మూడు ఆప్షన్లు ఉంటాయి. 1. బిల్లులకు సమ్మతి తెలియజేయడం 2. కారణం చెప్పి బిల్లును రిజర్వ్‌లో పెట్టడం లేదా రాష్ట్రపతికి పంపడం 3. బిల్లును తిరస్కరించి అసెంబ్లీకి పంపడం

ఈ మూడు ఆప్షన్లు ఎంచుకోవడంలో గవర్నర్ విచక్షణాధికారాన్ని ఉపయోగిస్తారు. ఇందుకు న్యాయస్థానాలు గడువు విధించడం సబబు కాదు.

గవర్నర్ల విధుల నిర్వహణ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకోవు. కానీ, కారణం లేకుండా దీర్ఘకాలంగా బిల్లులను పెండింగ్‌లో ఉంచిన సందర్భాల్లో కోర్టులు పరిమిత విచక్షణతో వ్యవహరించొచ్చు. రాష్ట్రపతి విషయంలోనూ ఇదే వర్తిస్తుంది.

నిరవధిక ఆలస్యం కొనసాగుతున్న సందర్భాల్లో అది న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుంది.

గవర్నర్ బిల్లును రాష్ట్రపతికి రిజర్వ్ చేసిన ప్రతిసారీ ఆర్టికల్ 143 కింద రాష్ట్రపతి సుప్రీంను సంప్రదించాల్సిన అవసరం లేదు. ఆర్టికల్ 200 కింద గవర్నర్లకు విచక్షణాధికారం ఉంటుంది. అయితే, దాన్ని అపరిమితంగా వినియోగించలేరు.

వివాదం లేకుండా ఉండాలంటే వీలునామా రాయాలి

పెండింగ్ బిల్లుల అంశం పూర్వాపరాలివీ..

శాసనసభలు ఒకటికి రెండుసార్లు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు సంచలన నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ అంశంలో గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆ బిల్లులను ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ ఆర్.మహాదేవన్ ధర్మాసనం నిర్దేశించింది. దీంతో రాజ్యాంగ అధికరణం 143(1) ప్రకారం తనకున్న అధికారాన్ని వినియోగిస్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మే నెలలో పలు ప్రశ్నలతో సీజేఐకి లేఖ రాశారు. రాష్ట్రపతి విచక్షణ అధికారాల పరిధిలోకి వచ్చే రాష్ట్రాల బిల్లులకు ఆమోదం తెలిపే అంశంలో న్యాయస్థానం గడువు విధించడం ఎంతవరకు న్యాయ సమ్మతమో తెలపాలంటూ సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని కోరారు. దీనిపై సీజేఐ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటైంది. పది రోజుల పాటు అన్ని పక్షాల వాదనలను ఆలకించిన ధర్మాసనం సెప్టెంబరు 11న తీర్పు రిజర్వు చేసింది. ఈ విషయంలో రాష్ట్రపతి, గవర్నర్లకు గడువు విధించలేమంటూ తాజాగా తీర్పు వెలువరించింది.

# శబరిమలలో భక్తుల రద్దీ దృష్ట్యా..
# రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ బృందం




శబరిమలలో నెలకొన్న భక్తుల రద్దీ విషయమై ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే శబరిమలలో తొలి జాతీయ విపత్తు నిర్వహణ దళం విధుల్లోకి చేరింది. ఈ మేరకు ప్రాంతీయ రిస్పాన్స్ సెంటర్‌కు చెందిన 4వ బెటాలియన్‌లోని 30 మంది సభ్యుల బృందం నవంబర్ 19న సన్నిధానానికి చేరుకుంది. ప్రస్తుతం వారు మెట్ల ప్రాంతం మరియు నడక మార్గాల వద్ద మోహరించారు. ఒకేసారి ప్రతి ప్రాంతంలో ఐదుగురు చొప్పున విధుల్లో ఉన్నారు. చెన్నై నుంచి వచ్చిన 38 మంది సభ్యుల మరో బృందం కూడా నిన్న రాత్రి చేరుకుంది. యాత్రికులకు సీఆర్పీ సహా అత్యవసర వైద్య సహాయం అందించేలా ప్రత్యేక శిక్షణ తీసుకున్న బృందం. అలాగే ఫస్ట్ ఎయిడ్ కిట్లు, స్ట్రెచర్లు తదితర సామగ్రిని సిద్ధం చేశారు కూడా. అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించడంతో పాటు, రక్షణ కార్యక్రమాలను సమన్వయం చేసేలా అప్రమత్తంగా ఉన్నారు. అలాగే ఈ బృందం శబరిమల ఏడీఎం పోలీసుల ప్రత్యేక అధికారి ఇచ్చే సూచనల మేరకు పనిచేస్తుందని ఇన్‌స్పెక్టర్ జీసీ ప్రసాద్ తెలిపారు.

కట్టుదిట్టమైన ఆంక్షలు..

ప్రస్తుతం శబరిమలలో మరిన్ని ఆంక్షలు విధించారు. స్పాట్ బుకింగ్ 20 వేల మందికి పరిమితం చేశారు. పంపా చేరుకున్న భక్తులు తమ శబరిమల దర్శనాన్ని పూర్తి చేసుకుని నిర్ణీత సమయంలోపు తిరిగి వస్తారు. అధికంగా వచ్చే వారికి మరుసటి రోజు దర్శనం చేసుకునేందుకు ఏర్పాట్లు చేసినట్లు అధికారుల పేర్కొన్నారు. నీలక్కల్ నుంచి పంపా వరకు ప్రవేశం పరిమితం చేసినట్లు తెలిపారు. భక్తులకు నీలక్కల్‌లో వసతి సౌకర్యాలు కల్పించినట్లు పేర్కొంది ట్రావెన్‌కోర్ దేవస్వం బోర్డు.

# అల్ ఫలాహ్ వర్సిటీ వ్యవస్థాపకుడిపై మరో ఫ్రాడ్ కేసు

టెర్రర్ ఫండింగ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కస్టడీలో ఉన్న అల్ ఫలాహ్ యూనివర్సిటీ వ్యవస్థాపకుడు జావేద్ అహ్మద్ సిద్ధిఖీ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది. ఇప్పటికే 13 రోజుల ఈడీ కస్టడీలో ఉన్న ఆయనపై తాజాగా మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో రూ.2 కోట్ల మోసం కేసు నమోదైంది. దీంతో ఆయన అక్రమాల చిట్టా ఒక్కొక్కటిగా బయటపడుతోంది. వర్సిటీకి నకిలీ అక్రిడిటేషన్లు ఉన్నాయని, చట్టబద్ధమైన గుర్తింపు పొందినట్లు తప్పుడు ప్రచారాలు చేసి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మోసగించారని సిద్ధిఖీపై ప్రధాన ఆరోపణలు ఉన్నాయి. ఈ మోసం ద్వారా ఆయన సుమారు రూ.415.10 కోట్లు అక్రమంగా సంపాదించినట్లు ఈడీ గుర్తించింది. ఈ వ్యవహారంలో ఢిల్లీ బ్లాస్ట్ కేసుతో ఆయనకు సంబంధాలు ఉన్నాయనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. ఈ ఆరోపణలపై ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు నమోదు చేసిన రెండు ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ రంగంలోకి దిగింది. ఆదివారం సిద్ధిఖీని అరెస్ట్ చేసి, డిసెంబర్ 1 వరకు కస్టడీకి తీసుకుంది. ఇక, భోపాల్‌లో నమోదైన కొత్త కేసు 24 ఏళ్ల నాటిది. 1997-2001 మధ్య కాలంలో సిద్ధిఖీ, అతని సోదరుడు హమూద్ సిద్ధిఖీ ఒక చిట్ ఫండ్ కంపెనీని నడిపి, డబ్బు రెట్టింపు చేస్తామని ప్రజల నుంచి భారీగా వసూలు చేసి పరారయ్యారని పోలీసులు తెలిపారు. గ్యాస్ బాధితులకు చెందిన నిధులతో కూడా ఉడాయించారని ఆరోపణలున్నాయి. పాత కేసులో సిద్ధిఖీ ముందస్తు బెయిల్ పొందగా, ఆయన సోదరుడు నిర్దోషిగా విడుదలయ్యారు. మరోవైపు మధ్యప్రదేశ్‌లోని మో కంటోన్మెంట్ బోర్డు అధికారులు సిద్ధిఖీ పూర్వీకుల ఇంటికి నోటీసులు జారీ చేశారు. ఆ ఇంటిలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని, వాటిని తొలగించాలని నోటీసులో ఆదేశించారు.



దర్యాప్తు సమయంలో యూనివర్సిటీకి సంబంధించిన అడ్మిషన్లు, ఫీజుల రికార్డులను సిద్ధిఖీ మార్చే అవకాశం ఉందని ఈడీ కోర్టులో వాదించింది.

# మన సౌరవ్యవస్థలోకి గ్రహాంతర 'అతిథి'.. అది ఏలియన్ స్పేస్ షిప్పేనా?

**ఇంటర్నెట్ డెస్క్:** మన సౌరవ్యవస్థలోకి దూరంగా ఉన్న ఓ నక్షత్ర మండలం నుంచి ఓ ప్రాచీన తోకచుక్క ప్రవేశించింది. దీని పేరు ఇది భూమి కంటే కూడా ఎంతో పురాతనమైనది. అయితే, ఇది గ్రహాంతరవాసుల అంతరిక్ష నౌక కావచ్చనే వదంతులు ఆన్‌లైన్‌లో విస్తృతంగా ప్రచారమయ్యాయి. దీనిపై అమెరికా కాంగ్రెస్ సభ్యుడు, హౌస్ సైన్స్ కమిటీకి చెందిన జార్జ్ వైట్‌సైడ్స్ స్పష్టతనిచ్చారు.

నాసా అధ్యయనం

అది ఏలియన్ స్పేస్‌షిప్ అనడానికి ఆధారాలు ఏమీ లేవని వైట్‌సైడ్స్ స్పష్టం చేశారు. 2025 జులై 1న కనుగొన్న ఈ తోకచుక్క వయసు దాదాపు 500 కోట్ల నుంచి 800 కోట్ల ఏళ్లని అంచనా వేశారు. 3%×/ూశ్రీఘం%పై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరిగిన నేపథ్యంలో నాసా దీనిపై అధ్యయనం మొదలుపెట్టింది. 12 అంతరిక్ష నౌకలు, టెలిస్కోప్‌లను రంగంలోకి దించింది. వివిధ కోణాల్లో దాని ఫొటోలు సేకరించింది. మన సౌరవ్యవస్థలోని తోకచుక్కలతో పోల్చేందుకు, సుదూర గ్రహాల గురించి తెలుసుకునేందుకు ఈ విధంగా అవకాశం లభించిందని శాస్త్రవేత్తలు చెప్పారు.

కొన్ని ముఖ్యమైన తోక చుక్కలు


అంగారకుడి నుంచి పరిశోధన

ఈ తోకచుక్క గతేడాది అంగారకుడికి సుమారు 3,05,77,536 కిలోమీటర్ల దూరం నుంచి ప్రయాణించింది. దీంతో ఆ గ్రహం చుట్టూ తిరుగుతున్న నాసాకు చెందిన మార్స్ రికనైసెన్స్ ఆర్బిటర్ చాలా దగ్గరి నుంచి దీని ఫొటోలను తీసింది. మరో ఆర్బిటర్ %హీూఎజుచీ% అతినీలలోహిత డేటాను సేకరించింది. ఇది ఆ తోకచుక్క కూర్పును విశ్లేషించేందుకు తోడ్పడుతుంది. అలాగే ప్రస్తుతం తమ లక్ష్యాల దిశగా సాగుతున్న సైకీ, లూసీ స్పేస్‌షిప్‌లు మార్గమధ్యంలోనే 3%×/ూశ్రీఘం%ను పరిశీలించాయి.

**విశ్వ రహస్యాలు**

3%×/ూశ్రీఘం% చాలా వేగంగా కదులుతోంది. మన సౌర వ్యవస్థ నుంచి దూరంగా పయనిస్తోంది. ఇది గురుత్వాకర్షణ శక్తికి గురికాలేదు. అందుకే చాలా దూరం నుంచి వచ్చినట్లు స్పష్టమవుతోంది. దీని కూర్పు, కక్ష్య, వేగం లాంటి వివరాలు కోట్ల సంవత్సరాల క్రితం నాటి గ్రహాంతర నక్షత్ర వ్యవస్థల్లోని పరిస్థితుల గురించి విలువైన ఆధారాలు అందించే అవకాశం ఉంది. ఇది భూమిని ఢీకొనడానికి వస్తే దానిని అడ్డుకునేందుకు కేవలం రెండు నెలల సమయం మాత్రమే

## భారత వాయుసేన స్వరూపాన్నే మార్చే ప్రతిపాదన



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వచ్చే నెల భారత పర్యటనకు రానున్న నేపథ్యంలో, భారత వాయుసేన భవిష్యత్తును మార్చేసే ఒక కీలక సైనిక ప్రతిపాదనను మాస్కో తెరపైకి తెచ్చింది. ఐదో తరం సుఖోయ్-57 స్టెల్త్ ఫైటర్ జెట్‌కు సంబంధించిన పూర్తి టెక్నాలజీని బదిలీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. ఇప్పటివరకు ఏ దేశం కూడా ఇంతటి ఉన్నత స్థాయి రక్షణ సాంకేతికతను భారత్‌కు అందించడానికి ముందుకు రాలేదు. రష్యా ప్రభుత్వ రంగ రక్షణ సంస్థ రోస్‌టెక్ సీఈఓ సెర్గీ చెమెజోవ్ ఈ విషయాన్ని వెల్లడించారు. దుబాయ్ ఎయిర్ షో 2025 సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తొలుత రష్యాలో తయారైన సుఖోయ్-57 ఫైటర్లను భారత్‌కు సరఫరా చేసి, ఆ తర్వాత దశలవారీగా వాటి ఉత్పత్తిని పూర్తిగా భారత్‌కు తరలిస్తామని తెలిపారు. అంతేకాకుండా, సింగిల్ ఇంజిన్ స్టెల్త్ ఫైటర్ ఎయిర్‌క్రాఫ్ట్ అయిన సుఖోయ్-75 చెక్‌మేట్‌ను కూడా భారత్‌కు ఆఫర్ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇంజిన్లు, సెన్సార్లు, ఏఈఎస్ఏ రాడార్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీ, స్టెల్త్ మెటీరియల్స్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని బదిలీ చేస్తామని రష్యా స్పష్టం చేసింది. భారత్‌పై ఆంక్షలు ఉన్నప్పుడు కూడా ఆయుధాలు సరఫరా చేసి అండగా నిలిచామని, ఇరు దేశాల మధ్య దశాబ్దాలుగా బలమైన భాగస్వామ్యం ఉందని చెమెజోవ్ గుర్తుచేశారు. పాశ్చాత్య దేశాలు నిరాకరిస్తున్న కీలక టెక్నాలజీని రష్యా ఆఫర్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. డిసెంబర్‌లో జరగనున్న 23వ భారత్-రష్యా వార్షిక సదస్సు కోసం పుతిన్ భారత్‌కు రానున్నారు. ఈ పర్యటనలో రక్షణ రంగానికి సంబంధించి కీలక ప్రకటనలు వెలువడే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ పర్యటనకు సంబంధించిన సన్నాహక చర్చలు ప్రారంభమయ్యాయి.

## ముఖ్యమంత్రిగా 10వ సారి ప్రమాణస్వీకారం చేసిన నితీశ్ కుమార్



జనతాదళ్ (యునైటెడ్) అధినేత నితీశ్ కుమార్ బీహార్ ముఖ్యమంత్రిగా పదోసారి ప్రమాణస్వీకారం చేసి రికార్డు సృష్టించారు. పాట్నాలోని గాంధీ మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా పలువురు జాతీయ నేతలు హాజరయ్యారు. నితీశ్ కుమార్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. బీజేపీ నేతలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గాను, నితీశ్ కుమార్ నేతృత్వంలోని కూటమి ఏకంగా 202 సీట్లను కైవసం చేసుకుంది. ఇందులో బీజేపీ 89 స్థానాల్లో గెలుపొందగా, జేడీయూ 85 స్థానాల్లో విజయం సాధించింది. ఈ నేపథ్యంలో ఏర్పాటైన కొత్త మంత్రివర్గంలో బీజేపీ నుంచి 14 మందికి, జేడీయూ నుంచి 9 మందికి చోటు దక్కింది. నితీశ్ కుమార్ దాదాపు 19 ఏళ్లుగా బీహార్ ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతున్నారు. 2000 సంవత్సరంలో తొలిసారి సీఎంగా ఏడు రోజులు మాత్రమే పనిచేసిన ఆయన, ఇప్పుడు పదోసారి ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా నితీశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. "రాజకీయాల్లో ఎంతో అనుభవం, రాష్ట్రానికి మంచి పాలన అందించిన అద్భుతమైన రికార్డు నితీశ్‌కు ఉంది" అని ఆయన కొనియాడారు.

## బిహార్ ఎన్నికల్లో ఓటమి.. ప్రశాంత్ కిశోర్ మౌనవ్రతం



బిహార్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రశాంత్ కిశోర్ కు చెందిన జన్ సురాజ్ పార్టీ ఒక్క సీటు కూడా దక్కించుకోలేక పోయింది. ఎన్నికల ఫలితాలకు బాధ్యత వహిస్తూ ప్రశాంత్ కిశోర్ ఒకరోజు మౌనవ్రతం చేపట్టారు. ప్రధాని మోదీ, ఎన్డీయే నాయకుల సమక్షంలో నీతీశ్ కుమార్ సీఎంగా ప్రమాణస్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ప్రశాంత్ కిశోర్ ఈ వ్రతం చేపట్టడం గమనార్హం. ఇటీవల ప్రశాంత్ కిశోర్ విలేకరులతో మాట్లాడుతూ.. పార్టీ పరాజయానికి 100 శాతం బాధ్యత తనదేనన్నారు. తప్పిదాలను సరిదిద్దుకుని తిరిగి మరింత బలంగా వస్తామని, వెనక్కి వెళ్లే ప్రసక్తే లేదన్నారు. ఈ క్రమంలోనే ఒకరోజు మౌనవ్రతం చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆ ప్రకటన ప్రకారం.. తాజాగా భితిహర్వా గాంధీ ఆశ్రమంలో ఈ మౌనవ్రతాన్ని చేపట్టారు. ఇది ఈరోజు మొత్తం కొనసాగుతుందని పార్టీ తెలిపింది. ఇక, ఇటీవల ఎన్నికల ఫలితాలపై మాట్లాడుతూ.. అధికార కూటమిపై ప్రశాంత్ తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికలకు ముందు ప్రతి నియోజకవర్గంలో 60వేల మంది లబ్ధిదారులకు నీతీశ్ ప్రభుత్వం రూ.10వేలు చొప్పున ఇవ్వకుంటే ఆ పార్టీ 25 స్థానాలకే పరిమితమయ్యేదన్నారు. ఓట్లు పొందకపోవడం నేరం కాదని, అయితే.. అవినీతి, విభజన రాజకీయాలు మాత్రం తాను చేయలేదని అధికార పక్షాన్ని ఉద్దేశిస్తూ విమర్శించారు.

నీతీశ్ 10.0.. బిహార్‌లో కొలువుదీరిన ఎన్డీయే సర్కార్

ఇక, బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 243 సీట్లకు గాను.. 202 సీట్లు దక్కించుకొని ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. నేడు రాష్ట్రంలో ఎన్డీయే కూటమి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. పట్నాలోని గాంధీ మైదానంలో నీతీశ్‌తో పాటు 27 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డా తదితరులు హాజరయ్యారు.

# లంచాలతో కోట్లు..
# ప్రతి రోజు ఎవరో ఒకరు

**హైదరాబాద్ :** ప్రభుత్వ ఉద్యోగం అనేది భరోసా మాత్రమే కాదు బాధ్యత కూడా. ఆ బాధ్యతను ఎంత సమర్థవంతంగా నిర్వర్తిస్తే ప్రజలకు అంత త్వరితగతిన సేవలు అందుతాయి. సేవలు త్వరితగతిన అందినప్పుడు ప్రజల్లో ప్రభుత్వం మీద నమ్మకం ఏర్పడుతుంది. ఆ నమ్మకం కాస్త ప్రభుత్వాన్ని సుస్థిరం చేస్తుంది. సుస్థిరమైన ప్రభుత్వం ఉంటే ఎటువంటి అద్భుతాలు జరుగుతాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.ప్రభుత్వ ఉద్యోగం అనేది కాసుల కురిపించే ఏటీఎం అని నేటి కాలంలో చాలామంది ఉద్యోగులు భావిస్తున్నారు. అందువల్లే ఉద్యోగాన్ని ఒక బాధ్యతలాగా కాకుండా దోపిడికి మార్గంగా భావించుకుంటున్నారు. కొందరు ఉద్యోగులతే వసూళ్లకు ఏకంగా వ్యక్తులను నియమించుకుంటున్నారు. తద్వారా కోట్లకు ఎదుగుతున్నారు. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఏసీబీ నమోదు చేస్తున్న కేసులను బట్టి.. ప్రభుత్వ ఉద్యోగులు ఏ స్థాయిలో అవినీతికి పాల్పడుతున్నారు అర్థం చేసుకోవచ్చు. సబ్ కలెక్టర్ నుంచి మొదలు పెడితే పంచాయతీ కార్యదర్శులకు అందరూ దొరికిపోతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని బాధ్యతలాగా నిర్వర్తించకుండా.. వసూళ్లకు పాల్పడుతున్న ఉద్యోగులను మాత్రమే మనం చూశాం. ఏసీబీ కూడా అటువంటి సిబ్బంది మీద మాత్రమే కేసులు నమోదు చేస్తోంది. ఈ కథనంలో మాత్రం అధికారి అవినీతిని అంతకుమించి అనే స్థాయిలో ప్రదర్శించాడు .. ఏకంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పార్కును అమ్మేశాడు. దీనికోసం కోట్లు లంచంగా పుచ్చుకున్నాడు. ఏసీబీ అధికారుల పరిశీలనలో ఈ వాస్తవం వెలుగులోకి వచ్చింది. ఇటీవల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ కార్యాలయాలపై ఏసీబీ అధికారులు దాడులు చేస్తున్నారు. ఏసీబీ అధికారులకు రిజిస్ట్రార్ ల పై విపరీతంగా ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏసీబీ అధికారులు దాడులు చేస్తుండగా విస్మయకర వాస్తవాలు తెలుగులోకి వస్తున్నాయి.

**నెల రోజుల వ్యవధిలో ఇద్దరు సబ్ రిజిస్ట్రార్ లు**


హైదరాబాద్ నగర పరిధిలోని వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో నెలల వ్యవధిలోనే ఇద్దరు సబ్ రిజిస్ట్రార్‌లు సస్పెండ్ కావడం తీవ్ర దుమారం రేపుతోంది. కొన్ని రోజుల క్రితమే.. రాజేష్ అనే సబ్ రిజిస్ట్రార్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కడంతో సస్పెన్షన్ వేటు వేశారు. ఈ క్రమంలోనే ఆ స్థానంలో సీనియర్ అసిస్టెంట్ శివశంకర్‌కు ఇంఛార్జ్ సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు అప్పగించారు. అయితే తాజాగా ఆయన అక్రమాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులు రావడంతో.. రంగంలోకి దిగిన ఉన్నతాధికారులు ఆయనను సస్పెండ్ చేశారు. దీంతో ఆ వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో ఏం జరుగుతోందని.. వరుసగా ఎందుకు సబ్ రిజిస్ట్రార్లు సస్పెండ్ అవుతున్నారు




అనేది తీవ్ర చర్చనీయాంశంగా మారింది.వనస్థలిపురం ఇంఛార్జ్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ శివశంకర్ అక్రమాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులు అందడంతో స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు విచారణ చేపట్టారు. ఈ విచారణలో శివశంకర్ అవినీతికి పాల్పడుతున్నారని గుర్తించారు. ఈ క్రమంలోనే ఆయనపై సస్పెన్షన్ వేటు వేశారు. ఓ పార్కు స్థలానికి రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంలో.. శివశంకర్‌పై స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ వేటు వేసింది.కొన్ని నెలల క్రితమే ఆ స్థానంలో పనిచేసిన రాజేష్ అనే సబ్ రిజిస్ట్రార్ అవినీతి నిరోధక శాఖకు చిక్కడంతో అతడిని సస్పెండ్ చేశారు. ఈ క్రమంలోనే అదే ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శివశంకర్‌కు సబ్ రిజిస్ట్రార్ ఇంఛార్జిగా తెలంగాణ ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. హయత్‌నగర్ మండలం సాహెబ్‌నగర్ రెవెన్యూ గ్రామ పరిధిలోని 200 సర్వే నంబరులో వివాదానికి కారణమైన ఓ పార్కు స్థలం వ్యవహారానికి సంబంధించి శివశంకర్‌పై అవినీతి ఆరోపణలు వచ్చాయి.సాహెబ్ నగర్ ప్రాంతంలో గతంలో ఉన్న లే అవుట్(అనధికారిక) ఆధారంగా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. అక్కడ ఉండే స్థానికులు.. పలు కోర్టులను ఆశ్రయించి అనుమతులు తీసుకుని తమ భూములను రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నారు. ఇదే సమయంలో అక్కడ ఉన్న పార్కు ప్రాంతానికి కూడా బై నంబర్‌తో కొంతమంది రిజిస్ట్రేషన్ కోసం అప్లై చేయగా.. డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను సబ్ రిజిస్ట్రార్ పూర్తి చేశారు. ఈ వ్యవహారంపై.. స్థానికులు తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రిజిస్ట్రేషన్ల శాఖ ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్ గాంధీ హనుమంతుకు ఫిర్యాదు చేశారు.ఈ క్రమంలోనే వివిధ పత్రాలకు ఒకే ప్రాంతం ఫొటోలు చూపించినా రిజిస్ట్రేషన్లు పూర్తి చేసినట్లు స్థానికులు ఫిర్యాదు చేశారు. అందులో పార్కు స్థలం కూడా ఉన్నట్లు ఆధారాలతో సహా ఉన్నతాధికారులకు చూపించారు. ఈ విషయంలో సబ్‌రిజిస్ట్రార్ శివశంకర్ చాలా ఉదాసీనంగా వ్యవహరించినట్లు తేలింది. దీంతో శివశంకర్‌పై స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు విచారణ ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే అధికారుల విచారణలో వనస్థలిపురం సబ్‌రిజిస్ట్రార్ శివశంకర్ తప్పు ఉందని గుర్తించడంతో సస్పెన్షన్ వేటు వేశారు.ఇటీవల స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో అవినీతి నిరోధక శాఖ దాడులు జరుగుతున్న నేపథ్యంలో.. కార్యాలయాల్లో ఉన్న లోపాలపై ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. రిజిస్ట్రేషన్ల శాఖలో తెలంగాణ సర్కార్ కీలక సంస్కరణలు తీసుకువస్తున్నప్పటికీ.. సంబంధిత అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది మారకపోవడంపై ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు వార్తలు వస్తున్నాయి.

# సిటీ బస్సులకు హైడ్రాలిక్ డోర్స్

**హైదరాబాద్ :** బస్సుల్లో ఫుట్‌బోర్డు ప్రయాణాలకు చెక్ పెట్టేందుకు టీజీఎస్‌ఆర్టీసీ కొత్త ఎలక్ట్రిక్ బస్సుల్లో హైడ్రాలిక్ ఆటోమేటిక్ డోర్లు తెచ్చింది. బస్సు ఆగితేనే డోర్లు తెరుచుకుంటాయి, కదులుతుంటే ఆటోమేటిక్‌గా మూసుకుంటాయి. ముఖ్యంగా విద్యార్థుల భద్రత కోసం ఈ వినూత్న మార్పులు చేశారు. ఈ కొత్త బస్సులు ప్రమాదాలను తగ్గించి, ప్రయాణాన్ని సురక్షితంగా మారుస్తాయని అధికారులు ఆశిస్తున్నారు.హైలైట్:ఫుట్‌బోర్డు ప్రయాణాలు, ప్రమాదాలకు చెక్బస్సుల్లో ఫుట్‌బోర్డు ప్రయాణాలు, కదులుతున్న బస్సుల నుంచి దిగడం వంటి ప్రమాదకర విన్యాసాలకు అడ్డుకట్ట వేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వినూత్న మార్పులు చేపట్టింది. ప్రయాణికుల, ముఖ్యంగా విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని కొత్తగా ప్రవేశపెడుతున్న ఎలక్ట్రిక్ బస్సుల్లో అత్యాధునిక హైడ్రాలిక్ ఆటోమెటిక్ డోర్ వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. స్టేజీ వద్ద బస్సు పూర్తిగా ఆగినప్పుడు మాత్రమే ఈ డోర్లు తెరుచుకుంటాయి. బస్సు కదులుతున్నప్పుడు లేదా వేగంగా ఉన్నప్పుడు ఇవి ఆటోమెటిక్‌గా మూసుకుని లాక్ అవుతాయి. దీనివల్ల ప్రయాణికులు పరిగెత్తుకుంటూ వచ్చి బస్సు ఎక్కడం, కదులుతున్న బస్సు నుంచి దిగిపోవడం లేదా ఫుట్‌బోర్డుపై వేలాడటం కుదరదు. ఈ వ్యవస్థ విమానాశ్రయ బస్సులు (ఏసీ ఇంద్ర), హైఎండ్ డీలక్స్ బస్సుల్లో ఉండే సాంకేతికత తరహాలో పనిచేస్తుంది. యినగరంలో జరిగిన ప్రమాదాలపై ఆర్టీసీ అధికారులు లోతుగా అధ్యయనం చేశారు. ఎక్కువ ప్రమాదాలు ఫుట్‌బోర్డు ప్రయాణాల వల్లే జరుగుతున్నాయని గుర్తించిన అధికారులు, ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్న మార్గాలపై దృష్టి సారించారు. ప్రయోగాత్మకంగా హయత్‌నగర్-2 డిపో పరిధిలో 45 'గ్రీన్ మెట్రో ఎక్స్‌ప్రెస్' ఎలక్ట్రిక్ బస్సులను సిద్ధం చేశారు. ప్రస్తుతం 10 బస్సులు



ఇప్పటికే రోడ్డెక్కాయి. ముఖ్యంగా విద్యార్థులు అధికంగా ప్రయాణించే హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం మార్గాల్లో ఈ హైడ్రాలిక్ డోర్ వ్యవస్థ ఉన్న బస్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు. హకీంపేట కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న డ్రైవర్లు రాగానే.. మిగిలిన 35 బస్సులు కూడా త్వరలో తిరగనున్నాయి. డిసెంబరు నాటికి మరిన్ని ఈ-బస్సులు ఈ మార్గాల్లో అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.ఈ కొత్త ఎలక్ట్రిక్ బస్సులు ఒక్కొక్కటి సుమారు 60 మంది ప్రయాణికులు సౌకర్యవంతంగా కూర్చుని లేదా నిలబడి ప్రయాణించేలా రూపొందిం చబడ్డాయి. వీటి ద్వారా ఆక్యుపెన్సీ పెరుగుతుందని డిపో అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. మేడ్చల్ ? సికింద్రాబాద్, సికింద్రాబాద్ ? దిల్‌సుఖ్‌నగర్, సికింద్రాబాద్ ? ఉప్పల్, కోఠి ? రామంతాపూర్, మెహిదీపట్నం ? ఆరాంఘర్, ఎల్బీనగర్ ? ఇబ్రహీంపట్నం, ఉప్పల్ ? ఘట్‌కేసర్ మార్గాల్లో విద్యార్థులు భారీ సంఖ్యలో రాకపోకలు సాగిస్తారు. కాబట్టి ఇక్కడ ఈ కొత్త బస్సులను అత్యధిక సంఖ్యలో ప్రవేశపెట్టడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా అరికట్టవచ్చునని అధికారులు భావిస్తున్నారు. ఈ కొత్త భద్రతా చర్యల వల్ల ఫుట్‌బోర్డు ప్రమాదాలు తగ్గుతాయని.. ప్రయాణం సురక్షితంగా మారుతుందని ఆర్టీసీ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

## భార్య, పిల్లలను చంపిన నిందితుడికి..
## ఉరి శిక్ష విధించిన వికారాబాద్ జిల్లా కోర్టు

హైదరాబాద్ : వికారాబాద్ జిల్లా కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. భార్య, పిల్లలను చంపిన కేసులో నిందితుడికి కోర్టు ఉరి శిక్ష ఖరారు చేసింది. 2019లో భార్య, ఇద్దరు పిల్లలను ప్రవీణ్ అనే వ్యక్తి చంపాడు. భార్య, పిల్లల హత్యను ఆత్మహత్యగా చిత్రీకరించాడు. ప్రవీణే భార్య, పిల్లలను చంపాడని రుజువు కావడంతో కోర్టు ఉరిశిక్ష విధించింది. పోలీసుల సమాచారం ప్రకారం.. ప్రవీణ్ కుమార్(32) వృత్తిరీత్యా ప్రయివేటు ఉద్యోగి. వికారాబాద్‌లో భార్యాపిల్లలతో కలిసి నివాసం ఉండేవాడు. భార్య చాందినీకి వివాహేతర సంబంధం ఉందన్న అనుమానంతో ఆమెను ఇనుపరాడ్‌తో కొట్టి చంపాడు. ఐదేండ్ల కుమార్తె ఇన్షిల్‌ను, తొమ్మిదేళ్ల కుమారుడు అయాన్ కూడా హతమార్చాడు. అయితే చాందిని ప్రవీణ్‌కు రెండో భార్య. కాగా కుమారుడు అయాన్ చాందినికి మొదటి భర్త సంతానం. ఇన్షిల్ మాత్రం ప్రవీణ్ కూతురే. ఇక భార్య




చాందిని మొబైల్‌లో సందేశాలు చూసి ప్రవీణ్ తీవ్ర ఆగ్రహావేశాలకు లోనయ్యాడు. తరుచూ మద్యం సేవించి భార్యతో గొడవపడేవాడని దర్యాప్తులో బయటపడింది. ఈ క్రమంలోనే భార్యాపిల్లలను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. అయితే వారిని హత్య చేసిన అనంతరం తాను కూడా ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నప్పటికీ పోలీసుల ఎదుట లొంగిపోయాడు. అనంతరం అతన్ని రిమాండ్‌కు తరలించారు. నేరం తీవ్రత, ఆధారాలను పరిశీలించిన వికారాబాద్ కోర్టు ఉరిశిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.

## కడియం, దానంకు స్పీకర్ మళ్లీ నోటీసులు

-మొదటిపేజీ తరువాయి

పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం మూడు నెలల్లో (అక్టోబర్ 31, 2025 నాటికి) విచారణ పూర్తి చేసి నిర్ణయం తీసుకోవాలని ఆదేశించిన నేపథ్యంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆ అనర్హత పిటిషన్లపై విచారణను ఇప్పటికే ప్రారంభించారు. అయితే, విచారణను మరింత ఆలస్యం చేస్తున్నారని ఆరోపిస్తూ విపక్ష బీఆర్ఎస్ నవంబర్ 17న సుప్రీంకోర్టులో స్పీకర్‌పై కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసింది. దీంతో, ఈ వ్యవహారంలో స్పీకర్ వేగం పెంచారు. మరోవైపు, పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఇప్పటివరకు ఎనిమిది మంది ఎమ్మెల్యేల విచారణ పూర్తయింది. ఈ రోజుతో 8 మంది ఎమ్మెల్యేలకు చెందిన పిటిషన్లపై విచారణ పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో సభాపతి వారిద్దరికి మరోసారి నోటీసులు జారీ చేశారు. తక్షణమే అఫిడవిట్ దాఖలు చేయాలని అందులో పేర్కొన్నారు. విచారణ పూర్తయిన ఎమ్మెల్యేలకు సంబంధించి న్యాయ సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాత సభాపతి నిర్ణయం ప్రకటించే అవకాశం ఉంది.

## కేటీఆర్‌కు బిగ్ షాక్

-మొదటిపేజీ తరువాయి

నివేదిక ఇచ్చిన విషయం తెలిసిందే. రూ.54.88 కోట్ల నిధులు దారి మళ్లింపుపై ఆరోపణలు చేసింది. ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ ఇప్పటికే పలుమార్లు ఏసీబీ విచారణకు హాజరయ్యారు. రెండు సార్లు ఏసీబీ విచారణకు, ఒకసారి ఈడీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. ఇక, ఫార్ములా-ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై 2024 డిసెంబరు 18న ఏసీబీ కేసు నమోదు చేసింది. ఏ1గా కేటీఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్‌ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్‌ఎన్ రెడ్డిపై కేసు నమోదైంది. ఇక, తాజా పరిణామంతో త్వరలోనే కేటీఆర్‌పై అభియోగాలు నమోదు చేసేందుకు ఏసీబీ సిద్ధమవుతోంది. విచారణ తర్వాతే ఛార్జ్‌షీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. అదేవిధంగా, అటు కేసులో కీలక నిందితులైన ఐఏఎస్ అరవింద్ కుమార్‌పై డోపీటీకి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసింది. ఒకవేళ కేంద్రం అనుమతి ఇస్తే ఆయనపై కూడా ఏసీబీ అభియోగాలు నమోదు చేసేందుకు సిద్ధంగా ఉంది.

**ఫార్ములా ఈ కారు రేసు టైమ్‌లైన్..**

డిసెంబరు 18, 2024న ఎఫ్ఐఆర్ నమోదు
డిసెంబర్ 28, 2024 ఈడీ సమన్లు.
జనవరి 2, 2025న అర్వింద్ కుమార్ విచారణ.
జనవరి 3, 2025న బీఎల్‌ఎన్ రెడ్డి విచారణ.
జనవరి 7, 2025న కేటీఆర్ విచారణ.
జూన్ 2025లో ఏసీబీ రెండో దశ విచారణ.
జూన్ 16న కేటీఆర్ మరోసారి విచారణకు హాజరు.

## వారంలో షెడ్యూల్

-మొదటిపేజీ తరువాయి

తర్వాతే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ తీర్మానించింది. డిసెంబర్ 1 నుంచి డిసెంబర్ 9 వరకు ప్రజాపాలన వారోత్సవాలు జరగనున్నాయి. ఈ వారోత్సవాల తర్వాత ఎన్నికలు జరగనున్నాయి.

**నోటిఫికేషన్ రిలీజ్ అయ్యాక..**

గతంలోనే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి ఈసీ నోటిఫికేషన్ జారీ చేసింది. ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు ఇటీవల ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ ఆర్డినెన్స్ జారీ చేసింది. దీనికి అనుగుణంగా ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే రిజర్వేషన్లు 50శాతానికి మించడానికి వీలు లేదంటూ హైకోర్టు వాటిని కొట్టేసింది. హైకోర్టు నిర్ణయంతో స్థానిక ఎన్నికలు మరోసారి వాయిదా పడ్డాయి. మరోవైపు ఈ నెల 24లోగా ఎన్నికల నిర్వహణపై స్పష్టత ఇవ్వాలని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ సిద్ధమవడం గమనార్హం

## పంచాయతీ రాజ్ శాఖలో ఉద్యోగులకు పదోన్నతులు

-మొదటిపేజీ తరువాయి

సూపరింటెండెంట్లుగా పదోన్నతి కల్పించారు. 2018 కంటే ముందు ప్రమోషన్ పొందిన వారికి 10 శాతం కోటా కింద ఇప్పుడు సూపరింటెండెంట్లుగా అవకాశం ఇచ్చారు. రాష్ట్రంలోని రెండు మల్టీ జోన్ల పరిధిలో అర్హులైన 9 మందికి పదోన్నతి కల్పిస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (పీఆర్, ఆర్డీ) శాఖ డైరెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే, పంచాయతీరాజ్ శాఖలో పనిచేస్తున్న 130 మందికి పైగా సీనియర్ అసిస్టెంట్లకు ఒకేసారి సూపరింటెండెంట్లుగా ప్రమోషన్ కల్పించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంపై తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల అసోసియేషన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సంబంధిత మంత్రులకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఇదిలా ఉండగా.. రాష్ట్రంలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని పంచాయతీ సెక్రటరీ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు పీఆర్, ఆర్డీ డైరెక్టర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు అసోసియేషన్ నేతలు తెలిపారు.

## రాష్ట్రం గజగజ

-మొదటిపేజీ తరువాయి

ప్రాంతానికి చేరుకునే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రాగల రెండు రోజులు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా రెండు నుండి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది.

రాష్ట్రం మొత్తం చలితో గజగజ

కొద్దిరోజులుగా సాయంత్రం 5 గంటలు అయ్యిందంటే చాలు రాష్ట్రం మొత్తం చలితో గజగజా వణికిపోతోంది. ఉదయం 9 గంటలైనా ఆ ప్రభావం కొనసాగుతూనే ఉంది. రాత్రి నుంచి ఉదయం వరకు చాలా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోతున్నాయి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలోని కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 7 డిగ్రీల సెల్సియస్, సంగారెడ్డి 7.1, ఆదిలాబాద్ 7.7, వికారాబాద్ 8.1, రంగారెడ్డి 8.2, కామారెడ్డి 8.5, సిద్దిపేట 8.6, నిజామాబాద్ 8.9, జగిత్యాల 9, మెదక్ 9.3, నిర్మల్ 9.4, మహబూబ్‌నగర్ జిల్లాల్లో 9.9 డిగ్రీల సెల్సియస్‌ల వరకు నమోదవుతున్నాయి.

ఈదురుగాలులు వీస్తుండటంతో చలి తీవ్రత

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత పది రోజులుగా చలి తీవ్రత ఉధృతంగా కొనసాగుతుండగా బుధవారం మరింత అధికమైంది. రాజన్న సిరిసిల్ల జిల్లాలో రాత్రి పూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు 8 డిగ్రీల సెల్సియస్‌కు చేరగా మిగిలిన జిల్లాల్లో కూడా దాదాపు అదే పరిస్థితి ఉంది. గరిష్ఠ పగటి ఉష్ణోగ్రతలు కూడా 27.5 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గటంతో పొద్దంతా కాస్తా చలితో కూడిన వాతావరణం ఉంటోంది. ఉష్ణోగ్రతల తగ్గుదలకు తోడుగా ఈదురుగాలులు వీస్తుండటంతో ప్రజలు చలి ప్రభావానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గాలిలో పెరిగిన తేమ శాతం

అధిక వర్షాలతో నేలలు చిత్తడిగా మారి గాలిలోని తేమశాతం పెరగటం, ఉత్తర భారతదేశం నుంచి చలి గాలులు వీస్తుండటం, వాతావరణ మార్పుల ప్రభావంతో నవంబరు మాసంలో సాధారణం కన్నా 2 నుంచి 6 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. సాధారణంగా డిసెంబరు నెలలో చలి అధికంగా ఉంటుంది. కానీ ఈ సీజన్‌లో మాత్రం నవంబరు నెల నుంచే చలి పంజా విసరుతోంది.

భౌగోళిక పరిస్థితి వల్ల

తెలంగాణలో శీతల గాలుల తీవ్రత ఎక్కువగా ఉండడానికి అనేక రకాల కారణాలు ఉన్నాయి. ఇందులో ప్రధానమైంది తెలంగాణకు ఉన్న ప్రత్యేకమైన భౌగోళిక పరిస్థితి. ఏపీతో పోలిస్తే తెలంగాణ ఉత్తర, మధ్య భారతదేశానికి కొంచెం దగ్గరగా ఉంటుంది. ఇటీవల ఆ ప్రాంతాల్లో అధిక పీడనం ఏర్పడింది. దాని వల్ల అక్కడి నుంచి చల్లని, పొడి గాలులు దక్కన్ పీఠభూమిపై ఉన్న తెలంగాణ రాష్ట్రం వైపుగా వీస్తున్నాయి. దీంతో చలి తీవ్రత పెరిగింది.

## సంపాదకీయం

# అభివృద్ధి, సుపరిపాలనకు పట్టం

బీహార్ 18వ శాసనసభ 243 స్థానాలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ప్రధాని మోడీ సారథ్యంలోని అధికార జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) అంచనాలకు మించి అఖండ విజయం సాధించడం సుపరిపాలనకు, అభివృద్ధికి అనుకూలంగా ప్రజలిచ్చిన తీర్పు. ప్రతిపక్ష మహాగట్‌బంధన్ నేతగా బరిలో నిలిచి హోరాహోరీగా తలపడి ఈసారైనా ముఖ్యమంత్రి కావాలని ఉధృతంగా ప్రచారం సాగించిన రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) యువనేత తేజస్వి యాదవ్ ఆశలు ఆడియాశలయ్యాయి. ఎన్‌డిఎను దీటుగా ఢీ కొట్టడానికి కుటుంబానికో ప్రభుత్వ ఉద్యోగం, ప్రతి మహిళ ఖాతాలో నెలనెలా రూ. 2500 నగదు జమ చేస్తామని, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి గట్టి ప్రయత్నాలు చేస్తామని, పరిశ్రమల స్థాపనకు ప్రాధాన్యమిచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి యువత జీవితాలలో వెలుగులు నింపుతామని ఆశలు రేపినా అధికార కూటమి ముందు వెలవెలపోవలసి వచ్చింది. ఇందుకు భాగస్వామ్య పక్షాల పనితీరు ప్రధాన కారణమని భావిస్తున్నారు.ప్రాచీన జాతీయ పార్టీగా ఎన్నో ఏళ్లు ఈ దేశాన్ని, వివిధ రాష్ట్రాల్లో ఏకఛత్రాధిపత్యం నెరపిన కాంగ్రెస్ గంగా మైదాన రాష్ట్రాలు యుపి, బీహార్, పశ్చిమబెంగాల్‌లో మండల్ రాజకీయాల కారణంగా ప్రాభవం కోల్పోయి, సంస్థాగతంగా కోలుకోలేనంత శిథి ల స్థాయికి చేరడం, అయినా చేవలేకపోయినా అత్యధిక స్థానాలు తీసుకుని మహాపరాజయం చెందడం ఈ ఎన్నికలలో మరింత స్పష్టమైనది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 70 స్థానాలలో పోటీచేసి 19 స్థానాలు గెలిచిన కాంగ్రెస్ ఈసారి సర్దుబాటులో 51, స్నేహపూర్వక పేరుతో మరో 10 మొత్తం 61 స్థానాలలో పోటీ చేసి కేవలం 6 సీట్లే గెలవడం గట్‌బంధన్‌కు శరాఘాతమైనది. గత ఎన్నికల్లో వామపక్షాలు 16 స్థానాలు గెలిచి (సిపిఐ ఎంఎల్ 12, సిపిఐ 2, సిపిఎం 2) కాంగ్రెస్ కంటే మెరుగ్గా ఫలితాలు సాధించినా ఈసారి సిపిఎంఎల్ కేవలం 2, సిపిఎం భిభూతిపూర్ ఒక్క స్థానాన్ని గెలవగా, సిపిఐ ఒక్క స్థానం లో కూడా విజయం సాధించలేకపోవడం విచారకరం. యాదవ, ముస్లిం బంధంతో 32% ఓట్లకుతోడు అత్యంత వెనుకబడిన (ఇబిసి) కులాల ఓట్లు రాబట్టే వ్యూహంలో భాగంగా నిషదులలో 2.6% ఉన్న మల్లా ఉపకులం ఓట్ల కోసం ముకేశ్ సహానికి ఉప ముఖ్యమంత్రి హామీతో వికాస్ శీల్ ఇన్సాన్ పార్టీ (విఐపి)తో జట్టు కట్టినా ఆ పార్టీ ఒక్క సీటూ గెలవలేకపోయింది. సి.వి ముంబయిలో సినిమా సెట్ డిజైనర్‌గా పనిచేసే ముఖేష్ ఆరేడేళ్ల క్రితం బీహార్‌కు తిరిగి వచ్చి గత ఎన్నికల్లో ఎన్‌డిఎతో చేరి, డిప్యూటీ సిఎం పదవి హామీతో గట్‌బంధన్‌తో జట్టుకట్టినా పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. గంగా తదితర నదీ పరీవాహక ప్రాంతాలలో పడవలు నడపటం, చేపలు పట్టడం వంటి వృత్తుల్లో ఉన్న కేవట్, మల్లా తదితర మత్స్యకారులు బీహార్ జనాభాలో 8 శాతం, ఇబిసిలలో గణనీయంగా ఉన్నా వారు ప్రధానంగా జెడి(యు), ఎన్‌డిఎ మద్దతుదారులు. ఇలా ప్రధాన భాగస్వామ్య పక్షాలు అధ్వాన ప్రభావం చూపడంతో 50 మంది యాదవులకు అసెంబ్లీ టికెట్లు ఇచ్చినా గట్‌బంధన్ మహా పరాజయాన్ని చవిచూడక తప్పలేదు. అయితే తేజస్వి నేతృత్వంలోని ఆర్‌జెడి గత ఎన్నికలలో 75 సీట్లు గెలిచి పెద్ద పార్టీగా నిలిచింది. ఈసారి 143 స్థానాలకు పోటీ చేసి కేవలం 25 సీట్లే గెలిచి, 50 సీట్ల కోల్పోయినా తన 23 శాతం ఓటు బ్యాంకును నిలబెట్టుకోగలగడం ఆ పార్టీకి కొంత ఊరట. బీహార్ వ్యవసాయ ప్రధాన నిరుపేద రాష్ట్రం. పట్టణ జనాభా కేవలం 11 శాతం. జీవాలు, పాడి పశువులు, మత్స్య పరిశ్రమపై ఆధారపడి మూడోవంతు రాష్ట్ర ప్రజలు మనుగడ సాగిస్తున్నారు. గట్‌బంధన్ గెలిస్తే 1990 నుండి -95 వరకు సాగిన లాలూ, రబ్రీదేవిల ఆటవిక పాలన మళ్లీ వస్తుందని ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజనాథ్‌సింగ్, ఆరోగ్య మంత్రి నడ్డా, యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రభృత ఎన్‌డిఎ నాయకులు చేసిన భారీ ప్రచారం ఇబిసి కులాలు, మహా దళితులను భీతావహులను చేసింది. అదీగాక గత పదేళ్లకాలంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు మహిళలు, నిరుపేదలకు అందాయి. పల్లె రోడ్లతోబాటు జాతీయ, రాష్ట్ర రహదార్లను అభివృద్ధి చేసి రాకపోకలను సుగమం చేయడాన్ని ప్రజలు హర్షించారు. 1000 కి.మీగా ఉన్న గ్రామీణ రోడ్లను 1,16,880 కి.మీకు విస్తరించారు. గత 12 ఏళ్లలో పల్లెల్లో వివిధ గృహనిర్మాణ పథకాల కింద పేదలకు 59 లక్షల ఇళ్లను నిర్మించారు. గతంలో నీళ్లు, విద్యుత్, రోడ్ల వంటి మౌలిక సదుపాయాల కోసం ప్రజలు ఎన్నో ఆందోళనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం 2019లో జలజీవన్ మిషన్ ప్రారంభించింది. గతంలో కేవలం 2 శాతం ఇళ్లకు మాత్రమే రక్షిత మంచినీటి సరఫరా ఉండేది. గత ఆరేళ్లలో నితీశ్ ప్రభుత్వం 95.7 శాతం ఇళ్ళకు మంచినీటి సౌకర్యాలు కల్పించింది. అఖిలభారత స్థాయిలో రక్షిత నీటి సరఫరా 81.3%. జాతీయ సగటు కంటే తక్కువే అయినా బీహార్‌లో తలసరి విద్యుత్ వినియోగం గత 12 ఏళ్లలో 134 నుండి 363 యూనిట్లకు పెరిగి, 3 రెట్లు పెరిగింది. ఈ అభివృద్ధి కార్యక్రమాలేగాక మహిళా సాధికారతను పెంపొందించడం కోసం నితీశ్ ప్రభుత్వం చిత్తశుద్ధితో నిజాయితీగా, పట్టుదలగా కృషి చేస్తూనే ఉంది. 2006 లోనే పంచాయతీలలో 50 శాతం స్థానాలను మహిళలకు రిజర్వ్ చేసిన మొదటి రాష్ట్రం బీహార్. ఆ తర్వాత ఆ రిజర్వేషన్లను పురపాలక సంఘాలకు విస్తరింపజేశారు. బాలికల విద్యను ప్రోత్సహించడానికి నితీశ్ ప్రభుత్వం 2006లో బాలికలకు సైకిళ్లు కొనుగోలుకు ఒక్కొక్కరికి రూ. 2 వేలు ఇచ్చింది. అదీగాక హైస్కూలు నుండి డిగ్రీ వరకు వివిధ స్థాయిలలో బాలికలకు లక్ష వరకు ప్రత్యేక స్కాలర్ షిప్‌లు ఇస్తూ వచ్చారు. ఇందువల్ల విద్యాభ్యాసం కొనసాగించే బాలికల సంఖ్య 67 శాతానికి పెరిగిందని గణాంకాలు ఘోషిస్తున్నాయి. సోషలిస్టు అయిన నితీశ్ 1973లో స్వర్గీయ మంజు కుమారిని వివాహమాడినపుడు వరకట్నం వద్దని విలువలు పాటించారు. గత ఎన్నికలలో ఒంటరిగా బరిలోకి దిగి జెడి(యు)పై పోటీ పెట్టి ఆ పార్టీ విజయావకాశాలు దెబ్బతీసిన చిరాగ్ పాశ్వాన్ లోక్‌జనశక్తి పార్టీ ఈసారి ఎన్‌డిఎ భాగస్వామిగా 29 స్థానాలకు పోటీ చేసి, 19 గెలిచి బీహార్‌లో 4వ పెద్ద పార్టీగా నిలిచింది. ఎల్‌జెపి, మహా దళిత నేత జితన్ రామ్ మాంజి భాగస్వాములుగా ఉన్నందున గత ఎన్నికల్లో 37% ఉన్న ఎన్‌డిఎ ఓట్లు 10 శాతం అంటే 47 శాతానికి పెరిగాయి. 2010 ఎన్నికలలో ఆర్‌జెడికి 22 స్థానాలు, ఎన్‌డిఎకు 206 స్థానాలు వచ్చాయి. 2020 ఎన్నికలలో 43 స్థానాలకే పరిమితమైన నితీశ్ జెడి(యు) ఈసారి రెట్టింపు (85) స్థానాలు గెలవడమేగాక, తన సుపరిపాలనతో మహిళలు, మహా దళితులు, అత్యంత వెనుకబడిన కులాలను బాగా ఆకట్టుకుని వాళ్ళు అధిక సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొని ఎన్‌డిఎ 67% పైగా ఓట్లు సాధించడంలో ప్రశంసనీయ పాత్ర పోషించారు. అందుకే జెడి(యు) ఈసారి 5% ఓట్లు పెరిగి, ఓట్లు 23 శాతానికి పెరగడం గమనార్హం. నితీశ్ ఎక్కడా కులమత ఘర్షణలు జరగకుండా పాలనలో కట్టుదిట్టంగా చర్యలు చేపట్టారు. మైనారిటీలకు రక్షణ కల్పించారు. నితీశ్ ప్రాబల్యాన్ని తగ్గించడానికి బిజెపి కుతంత్రాలు పన్ని చిరాగ్‌ను ఎగదోసినా, పెద్ద పార్టీగా బిజెపికి ముఖ్యమంత్రి పదవి ఇవ్వాలని అప్పుడప్పుడు కొందరు కమల నేతలు సన్నాయి నొక్కులు నొక్కినా అందుకు సాహసించలేకపోయారు. నితీశ్ హిందూత్వ ఎజెండాను దూరం పెట్టారు. ప్రధాని మోడీ, తదితర కమల నేతలు వాస్తవాన్ని గుర్తించి ప్రాప్తకాలజ్ఞతతో నితీశ్ నే పదోసారి సిఎంగా అంగీకరించారు. బిజెపికి 2020లో 19.46% ఓట్లు రాగా, ఈసారి స్వల్పంగా 20.08 శాతానికి పెరిగాయి. 89 స్థానాలు గెలిచి పెద్ద పార్టీగా ఉన్నా పెరిగిన ఓట్లు కొంచమే. జెడి(యు), బిజెపి చెరి 101 స్థానాలకే పోటీ చేసినా గరిష్ట ఫలితాలు సాధించి రెట్టింపు ఉత్సాహంతో మళ్లీ అధికారం చేపడుతున్నాయి. గత 20 ఏళ్లుగా మహిళా సాధికారతను సాకారం చేయడానికి, అన్నార్తులై ఎలుకలు వేటాడి ఆకలి తీర్చుకునే ముసాహిర్‌ల వంటి మహా దళితులు, అత్యంత వెనుకబడిన కులాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన నితీశ్‌కు కృతజ్ఞత తెలియజేయడానికే ఆ వర్గాలు అధిక సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొని అభివృద్ధి, సుపరిపాలనకే మద్దతు పలికాయి. ఇప్పటికీ బీహార్ జనాభాలో మూడోవంతు దుర్భర దారిద్ర్యంలో ఉండటం, ఏటా ఉపాధి కోసం 25 లక్షల మంది వలసలు వెళుతూ ఉండటం, పల్లెలు జనాలతో కిక్కిరిసి ఉండటం, వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించి ఆదాయాలు పెంచడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సవాలే. 13.4 కోట్ల బీహార్ జనాభాలో కోటి మంది వలస వెళ్ళారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలంటే బీహార్ వంటి వెనుకబడిన రాష్ట్రాలు అభివృద్ధి చెందడం ఎంతో అవసరం. డబుల్ ఇంజిన్ సర్కార్‌లు అందుకు ఎంతో శ్రమించవలసి ఉంది.

# మానవ జీవన విధానంపై టెలివిజన్ పాత్ర



1996 నవంబర్ 21, 22 తేదీలలో ఐక్యరాజ్య సమితి మొదటి ప్రపంచ టెలివిజన్ ఫోరమ్‌ను నిర్వహించింది, దీనిలో ప్రముఖ మీడియా ప్రముఖులు ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో సమావేశమై నేటి మారుతున్న ప్రపంచంలో టెలివిజన్ గురించి పెరుగుతున్న ప్రాముఖ్యతను చర్చించారు. అందుకే నవంబర్ 21ని ప్రపంచ టెలివిజన్ దినోత్సవంగా ప్రకటించాలని మహాసభ నిర్ణయించింది. అప్పటి నుండి నవంబర్ 21 న ప్రపంచ టెలివిజన్ దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. టీవీ అద్భుతమైన ఆవిష్కరణలలో ఒకటి. మానవ జీవన విధానంపై ప్రభావాన్ని సృష్టించిన ఏకైక ఎలక్ట్రానిక్ మీడియా ఇది. టెలివిజన్"‘ (దూర దర్శన్) అనునది సుదూర ప్రాంతాలకు ఒక మాధ్యమం ద్వారా చలన చిత్రాలను, ధ్వనిని ఒకేసారి గ్రహించగలిగే సాధనం. దీనిద్వారా దృశ్య, ధ్వని సమాచారాన్ని ఒకేసారి గ్రహించవచ్చు. ఇది నలుపు-తెలుపు, రంగుల్లో చిత్రాలను చూపించే సాధనం. టెలివిజన్ అనే పదమునకు మూలం లాటిన్, గ్రీకు పదాలు. “దూర దృష్టి” అనే అర్థం వచ్చే గ్రీకు పదం. టెలి అనగా దూరం, లాటిన్ పదం విజియో అనగా దృష్టి అని అర్థము. విద్యుత్ సహాయంతో వార్తల్ని పంపే టెలిగ్రాఫ్ కనుక్కోబడిన రోజుల్లోనే బొమ్మల్ని కూడా ఇలా పంపడానికి వీలవుతుందా అని అలెగ్జాండర్ బెయిన్ అనే స్కాట్‌లాండ్ మనో వైజ్ఞానిక శాస్త్రజ్ఞుడు ప్రయత్నిం చాడు. దీనికోసం 1842 లో ఇతడు రూపొందించిన చిన్ని యంత్రాన్ని బేక్‌వెన్ అయిదేళ్ళ తరువాత మెరుగు పరచాడు. ఈ యంత్రంలో ప్రసారిణి, రిసీవర్ అనే రెండు స్థూపాలుంటాయి. దాదాపు అర్థ శతాబ్దం తరువాత ఆర్థర్ కార్న్ అనే జర్మన్ భౌతిక శాస్త్రజ్ఞుడు ఈ పద్ధతిని మెరుగు పరిచాడు. ప్రసారిణిలో సూదికి బదులు ఫోటో ఎలక్ట్రిక్ సెల్ ని ఉపయోగించాడు. ప్రసారం చేయాల్సిన బొమ్మ వివిధ భాగలపై క్రమంగా కాంతిని పడనించాడు. ఇలా చేయడాన్ని “స్కానింగ్” అంటారు. వివిధ భాగాల కాంతి తీవ్రతలకు అనుగుణంగా విద్యుత్ ప్రవాహంలో మార్పులు సంభవిస్తాయి. ఈ విద్యుత్తును రిసీవర్కి పంపిస్తారు. మారుతున్న విద్యుత్ కి అనుగుణంగా ఇక్కడ ఓ చిన్న దీపం వెలుగుతూ, దాని కాంతి తీవ్రతలో హెచ్చు తక్కువలు ఏర్పడతాయి. తిరుగుతున్న స్థూపం చుట్టూ అతికించ బడిన ఫొటోగ్రాఫీ కాగితంపై ఈ కాంతి పడినప్పుడు ప్రసారిణిలో వుండే బొమ్మ లాంటి ప్రతిబింబం నిర్మించ బడుతుంది.ఇలాంటి పద్ధతి ఇప్పుడు కూడా వినియోగిస్తున్నారు. పోలీసు శాఖకీ, వార్తాపత్రికలకీ ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంది. వార్తలకు సంబధించిన పోటోలను వివిధ నగరాల నుండి వెలువడే పత్రికల్లో ఏక కాలంలో ముద్రించటానికి ఈ పద్ధతి బాగా ఉపకరిస్తుంది. అమెరికా లోని కొన్ని పత్రికా సంస్థలు ఈ పద్ధతి ద్వారా మొత్తం వార్తా పత్రికలనే పేజీల వారీగా ప్రసారం చేయటం 1950 నుంచి వాడుకలో ఉంది. స్కానింగ్ విధానము దిశలో మొదటి ప్రయోగం 1883 లోనేజరిగింది. బెర్లిన్ విశ్వవిద్యాలయం లోని పోల్ నిప్ కో అనే విద్యార్థి కాస్త మొరటుగా ఉండే స్కానింగ్ సాధనాన్ని నిర్మించాడు. ముఖ్యంగా రెండు ఆవిష్కణలు అతని ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేశాయి. మొదటికి టెలిఫోన్. సెలేనియం అనే లోహంపై సూర్యకాంతి పడి నప్పుడు దానిగుండా విద్యుచ్ఛక్తి మరింత సులువుగా ప్రవహిస్తుందనే విషయాన్ని కనుక్కోవడం రెండోది. దీని ఆధారంగానే ఫోటో ఎలక్ట్రిక్ సెల్ నిర్మించబడినది. సెలేనియం పై పడే కాంతి తీవ్రతలలో తేడాలను బట్టి విద్యుత్ ప్రవాహం మారుతుంది. గనుక ఒక దృశ్యాన్ని ఈ సిద్ధాంతం ఆధారంగా ప్రసారం చేయాలని నిప్ కో ప్రయత్నించాడు. దృశ్యాన్ని చిన్నచిన్న భాగాలుగా చేసి, వాటిని ఓ క్రమ పద్ధతిలో వేగంగా స్కాన్ చేయాలి. వాటి కాంతి తీవ్రతల తేడాను బట్టి ప్రవహించె విద్యుత్ పరిమాణంలో మార్పులు ఏర్పడతాయి. రిసీవర్ లో ఈ విద్యుత్తుని మళ్ళీ కాంతిగా మారిస్తే, తెరపై తొలిదృశ్యాన్ని నిర్మించవచ్చు. ఈ సిద్ధాంతం ఆధారంగా నిప్కో నిర్మించిన పరికరానికి విద్యుత్ దూరదర్శిని అని పేరు పెట్టారు. క్రూక్స్ అనే శాస్త్రజ్ఞుడు నిర్మించిన కాథోడ్ కిరణ నాళాన్ని స్ట్రాన్?బర్గ్ విశ్వ విద్యాలయంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ బ్రాన్ మెరుగుపరిచాడు. కిరణ నాళంలో ఒక వైపున వుండే తెరని కొన్ని రసాయనిక పదార్థాలతో పూస్తే దానిపై ఎలక్ట్రాన్ లు పడినపుడు కాంతివంతమైన చుక్కలు ఏర్పడతాయని బ్రాన్ కనుగొన్నాడు. బ్రాన్ నాళం అనబడే ఈ పరికరం 1897 లో తయారైంది. ఈ సూత్రం ఆధారంగానే జూలియన్ ఎల్?స్టర్, హాన్స్ గైటర్ అనే ఇద్దరు జర్మన్ శాస్త్రజ్ఞులు సెలేనియం కంటే అతి వేగంగా, సమర్థవంతంగా పనిచేసే ఫోటో ఎలక్ట్రిక్ సెల్ ని నిర్మించారు. స్కాట్లండ్ కు చెందిన ఓ క్రైస్తవ మతాధికారి కొడుకు జాన్ లోగీ బెయిర్డ్ కొన్ని ఆకారాల్ని సుమారు మూడు మీటర్ల దూరందాకా ప్రసారం చేయడంలో కృతకృత్యుల య్యాడు. తరువాతి పరిశోధనల ఫలితంగా 1925 అక్టోబరు 2 వ తేదీన ఓ కంపెనీలో పనిచేసే అబ్బాయి ముఖాన్ని ప్రసారంచేయగా, ఈ చిత్రాన్ని పక్క గదిలోని రిసీవర్లో చూడటం జరిగింది. కొన్ని నెలల తర్వాత, అతడు తన పరికరాన్ని వైజ్ఞానిక సంఘ సభ్యులకూ, పత్రికా విలేఖరులకూ ప్రదర్శించాడు. అనేక విఘ్నాలు ఏర్పడినా పార్లమెంట్ వత్తిడి మూలంగా 1929 లో బి.బి.సి ప్రయోగాత్మకంగా టెలివిజన్ కార్యక్రమాల్ని ప్రసారం చేయటం మొదలుపెట్టింది. టెలివిజన్ ప్రసారాల్ని క్రమంగా ప్రసారం చేయడం లండన్ లో 1936 నవంబర్ 2 వ తేదీన ప్రారంభమైనది. ఒక వారం ప్రసారం బెయిర్డ్ పద్ధతిలో జరిగితే మరుసటి వారం జ్యోరికిన్ పద్ధతిలో జరిగుతుండేవి. రెండు పద్ధతుల్ని మార్చి మార్చి వాడాక జ్యోరికిన్ పద్ధతినే తుదకు ఎన్నుకున్నారు. ప్రపంచ యుద్ధ కాలంలో అమెరికాలో టెలివిజన్ కు అంకురార్పణ జరిగింది. యుద్ధం ముగిసిన తరువాత టెలివిజన్ రిసీవర్ ల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. 1960 నాటికి దేశంలో మూడింట రెండు వంతుల జనాభా టెలివిజన్ కార్యక్రమాల్ని తిలకించ టానికి వీలైంది. విన్న విషయాల కంటే కళ్లకు కట్టినట్టు చూసిన కార్యక్రమాల ప్రభావం మూలాన రేడియో తెరమరుగై, టెలివిజన్ విశ్వరూపం ధరించి ప్రపంచ మంతటా వ్యాపించటం మొదలైంది. ఆధునిక ప్రజాస్వామ్యంలో ఇది కీలక సాధనం. సాంకేతిక ప్రగతి ఊహించలేని స్థాయికి ఎదిగింది. చేయిలో ఉంచుకోవటానికి వీలైన పరిమాణంలో టెలివిజన్ సెట్ ని 1952 లో తయారు చేశారు.మొదట నలుపు తెలుపు దూరదర్శినిలు మాత్రమే వచ్చాయి. కొంతకాలానికి రంగుల దూరదర్శిని వాడకంలోకి వచ్చింది. భారత్‌లో టీవీ ప్రసారాలను 1972 లో ఢిల్లీ లో చిన్నగా భూస్థిత నెట్ వర్క్ ను ప్రస్తుతం దూదదర్శన్ ప్రారంబించి, 1984 నాటికల్లా కలర్ ప్రసారాలను ప్రవేశ పెట్టారు. రామాయణం, మహాభారత్, భారత్ ఏక్ ఖోజ్, రజని వంటి గొప్ప సిరీయళ్లను చూపారు. 1990 తరువాత అంతర్ జాతీయ చానల్స్ ఉపగ్రహ ప్రసారాలు ప్రారంబించినా1995 లో ప్రాంతీయ చానల్స్ రాకతో కేబుల్ టీ.వి వ్యవస్థ ప్రారంభమైయింది.

# శాస్త్ర పరిశోధనలో మేటి సివిరామన్



విజ్ఞాన ఆవిష్కరణల్లో భారతీయులకు నోబెల్ రావడం గగన సదృశం. సర్ సివి రామన్ ఆ ఘనత సాధించారు. అంతేకాదు, విజ్ఞాన శాస్త్రంలో ఆఘనత సాధించిన ఏకైక ఆసియా వాసిగానూ ఖ్యాతి గడించారు. సైన్సులో ఎవరూ చేయలేని సాహసాలను అత్యంత సునాయాసంగా చేసి చూపించి, విశ్వవినువీధిలో భారత కీర్తి పతాకాన్ని రెపరెపలాడించిన మహాజ్ఞాని చంద్రశేఖర్ వెంకటరామన్ (సి వి రామన్). వైజ్ఞానిక రంగంలో ప్రపంచ దేశాలను తలదన్నేలా భారత్‌ను శక్తివంతంగా చూపి, అబ్బుర పరిచే ప్రయోగాలకు నిలువెత్తు వేదికలా నిలిచారు సర్ సివి రామన్. వైజ్ఞానిక రంగంలో తొలి నోబెల్ అందుకున్న విజ్ఞాన ఖని. ఒక్క మాటలో చెప్పాలంటే వైజ్ఞానిక శాస్త్రానికే వైద్యుడిలా మారిన మహోన్నతుడు. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవేత్తల పరిశోధనా ప్రతిభను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేసిన వ్యక్తిల్లో సర్ సీవీ రామన్ మొదటివారు. సీవీ రామన్ నవంబర్ 7, 1888 తమిళనాడులోని తిరుచురాపల్లిలో జన్మించారు. తండ్రి చంద్రశేఖర్ అయ్యర్, తల్లి పార్వతి అమ్మాళ్. తండ్రి విశాఖపట్నంలోని ఏవీఎన్ కళాశాలలో లెక్చరర్‌గా పని చేయడం వల్ల రామన్ బాల్యం, విద్యాభ్యాసం అక్కడే జరిగింది. అనంతరం మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో చేరి 19 ఏళ్లకు ఫిజిక్స్ లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేశారు. ఆ తర్వాత తల్లిదండ్రుల కోరిక మేరకు ఐసిఎస్ పాస్కై కలకత్తా ప్రభుత్వ ఆర్థిక శాఖలో డిప్యూటీ అకౌంటెంట్ జనరల్గా చేరారు. ఆ సమయం లోనే పరిశోధనలపై ఆసక్తి పెంచుకున్నారు. పరిశోధనల కోసం భారతీయులు విదేశాలకు వెళ్లడమేమిటి?. విదేశీయులే... పరిశోధనల కోసం ఇక్కడకు రావాలని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి రామన్. రామన్ ముందు వరకూ సైన్స్ లో నోబెల్ బహుమతులు పాశ్చాత్యులకే దక్కేవి. కానీ, రామన్ అచ్చమైన భారతీయునిగా ఈ గడ్డ పైనే చదువుకొని, తలమానికమైన పరిశోధన జరిపి సైన్సులో దేశ శక్తి సామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారు. “నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా..’ అని చెప్పి తుదిశ్వాస వరకూ శాస్త్రాన్వేషణ లోనే గడిపిన దార్శనికుడు. “విజ్ఞాన శాస్త్ర సారాంశం ప్రయోగ శాలల పరికరాలతో వికసించదు. నిరంతర పరిశోధన, స్వతంత్రంగా ఆలోచించే ప్రవృత్తి ఇవే విజ్ఞాన శాస్త్ర సాగరాన్ని మధించి వేస్తాయి” అంటూ ఆయన చేసిన ప్రసంగం నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఉదయాకాశంలోని వెలుగుల్లో చెట్లు ఎంత అందంగా కనబడతాయో మీరు ఎప్పుడైనా గమనించారా? నాకు వీటిని చూస్తూ ఉంటే స్ఫటిక నిర్మాణం గురించిన ఆలోచనలు వస్తుంటాయి. అందుకే “విజ్ఞానం అత్యుత్తమ్మైన సృజనాత్మక కళారూపం అని రామన్ ఎప్పుడూ చెబుతుండే వారు. మెర్క్యూరీ ల్యాంప్ నుండి ఏకవర్ణ కాంతి తరంగాలను ఒక పారదర్శక యానకం గుండా ప్రసరింపజేస్తే, యానక ధర్మాలపై ఆధారపడి ఆ కాంతిలో కొంత భాగం వివర్తనం చెంది, తక్కువ తరంగ ధైర్ఘ్యం గల కాంతిగా బహిర్గత మౌతుంది. సముద్ర జలంపై ఇదే ప్రక్రియతో నీలిరంగు కాంతి బహిర్గత మవుతుంది. దీనినే ‘రామన్ ఫలితం’ (రామన్ ఎఫెక్ట్) అంటారు. రామన్ జీవితంలో మరో మైలురాయి రామన్ ఎఫెక్ట్ సిద్ధాంతం.వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని, దాని వల్లనే అది తన గమనాన్ని మార్చుకుంటుందని తన సిద్ధాంతాల ద్వారా రుజువు చేశారు. రామన్. అప్పటికున్న అరకొర సదుపాయాలతోనే మన దేశ విజ్ఞాన కిరణాలను నలుదిశలా ప్రసరింప జేశారు. సూర్యుని నుంచి వెలువడే తెలుపు వర్ణపు కాంతి వాయువులోని అణువులప్కై పడి, వాటి ప్రయాణ దిశను మార్చు కుంటాయని తన పరిశోధనల ద్వారా తెలుసుకున్న సి.వి. రామన్ ఓ సిద్ధాంతాన్ని సూత్రీకరించాడు. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని 1928 సంవత్సరం, ఫిబ్రవరి 28న రామన్ మొట్ట మొదటిసారి ప్రకటించారు. పారదర్శకంగా ఉన్న ఘన లేదా ద్రవ లేదా వాయు మాధ్యమం గుండా కాంతిని ప్రసరింప చేసినప్పుడు అది తన స్వభావాన్ని మార్చుకుంటుంది. ఈ విషయాన్ని 1928 మార్చి 16 న బెంగుళూరులో జరిగిన శాస్త్రజ్ఞుల సదస్సులో చూపించాడు. అతను అనుకున్నట్లే 1928 ఫిబ్రవరి 28 న “రామన్ ఎఫెక్టు” ఆవిష్కరించడం జరిగింది. ఈ పరిశోధనను అభినందిస్తూ బ్రిటీష్ ప్రభుత్వం 1929 లో “నైట్ హుడ్” బిరుదుతో సత్కరించింది. ఈ రామన్ ఎఫెక్టు అసామాన్య మనదని, అందులో 200 రూపాయలు కూడా ధర చేయని పరికరాలతో ఆ విషయ నిరూపణ జరగడం అద్భుతమ్కైనదని ప్రపంచ శాస్త్రజ్ఞులంతా రామన్‌ను అభినందించారు. అఖండ ప్రజ్ఞాశాలిగా గుర్తింపు పొందిన రామన్ కు ఎన్నో గౌరవ డాక్టరేట్లు లభించాయి. 1924 లో ఇంగ్లండ్ “రాయల్ సొసైటీ” సభ్యుడయ్యాడు. 1928 లో రామన్ కు “సర్” బిరుదు దక్కింది. 1947 లో ప్రతిష్టాత్మకమ్కైన “ఫ్రాంక్లిన్ మెడల్” లభించింది. తన అనన్య సామాన్య పరిశోధనా సామర్థ్యంతో ఫిజిక్స్ రంగంలో రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28 నే జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకొంటున్నాం. 1987 ఫిబ్రవరి నుండి ప్రతీ సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం అధికారకంగా జరుపుతోంది. రామన్ నూటికి నూరుపాళ్ళూ భారతీయునిగా ఈ గడ్డపైనే చదువుకొని, పరిశోధనలు జరిపి స్కెన్సులో శక్తిసామర్థ్యాలను ప్రపంచానికి చాటి చెప్పి భారత్ కు నోబెల్ సాధించి పెట్టారాయన. 1913 లో సాహిత్యంలో మనదేశం నుండి నోబెల్ బహుమతి పొందిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అనంతరం సైన్స్ రంగంలో విజయ ఢంకా మ్రోగించిన అఖండ ప్రజ్ఞాశాలి రామన్ ఒక్కరే కావడం దేశానికి గర్వకారణం. రామన్ పరిశోధనలు సైన్స్ లో, పారిశ్రామిక రంగం లోనూ క్రొత్తపుంతలు త్రొక్కడానికి దారితీసింది. శాస్త్ర రంగంలో రామన్ స్పెక్ట్రో స్కోపీ ఆవిర్భావానికి “భారతరత్న”, 1957లో “లెనిన్ శాంతి బహుమతి” లభించాయి. కాంతి ప్రసరణ పై జరిపిన పరిశోధనలకు “నోబెల్ బహుమతి” లభించింది. స్వాతంత్ర్యం రాగానే రామన్ కు మొట్టమొదటి నేషనల్ ప్రొఫెసర్ గా ప్రభుత్వం నియమించి గౌరవించింది. 1948 లో బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ డ్కెరెక్టర్ గా రిటైరయ్యారు. దృష్టి, కాంతి, ధ్వని, వర్ణాలు, ద్రవాల తలతన్యత, ఖనిజాలు, డైమండ్, క్రిస్టల్ తదితర అంశాలపై పరిశోధనలు జరిపిన సి.వి. రామన్ సుమారు 465 పరిశోధన పత్రాలను వెలువరించారు. వాటిని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెన్స్ బెంగుళూరు వారు సేకరించి భద్రపరిచారు. 1949 లో బెంగుళూ రులో రామన్ రీసెర్చి ఇన్స్టిట్యూట్ స్థాపించి, 1970 నవంబరు 27 న ఆయన మరణించే వరకూ, ఆ సంస్థలో పరిశోధనలు జరిపి, మన దేశంలో సైన్స్ అభివృద్ధికి మార్గదర్శకు లయ్యారు. 1971 నవంబర్ 21 న సీ.వీ. రామన్ పోస్టేజి స్టాంపును భారత ప్రభుత్వం వెలువరించి ఆ మహా శాస్త్రజ్ఞుడిని గౌరవించింది.

శుక్రవారం 21 నవంబర్ 2025
అగ్నిధార

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 25వ తేదీన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి

**సింగరేణి నిర్మాణం చేస్తున్న వ్యాపార సముదాయాలు చిరువ్యాపారులకు ఉచితంగా ఇవ్వాలి**

**దారి మైసమ్మ గుడిలను కుల్చిన వారిపై కేసులు నమ్మెదు చేయాలి**

**25 వతేదీన న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి**

**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో చిరు వ్యాపారుల దుకణాల కుల్చి వారి జీవితాలను రోడ్డును పడేసారు.అని దారి మైసమ్మ గుడులను కుల్చి ప్రజల మనోభావాలను దెబ్బతీసారు అని గత రెండేళ్లుగా రామగుండం లో బుల్డోజర్ పాలన సాగుతుంది సింగరేణి నిర్మాణం చేస్తున్న నూతన వ్యాపార సముదాయాలను కుల్చివేతగురైన చిరు వ్యాపారులకు ఉచితంగాఅందించాలని, అదే విధంగా దారి మైసమ్మ గుడులను కుల్చిన వారిపై కేసులు నమ్మెదు చేయాలని దినికి పూర్తి బాధ్యులైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే ఈ నేల 25వ తేదినా బీ.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి చేస్తామని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హెచ్చరించారు.గురువారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాలుగా పారిశ్రామిక ప్రాంతంలో చిరువ్యాపారుల కుల్చివేతల పర్వం సాగుతుందన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో 46 మైసమ్మ గుడ్లను ఎవరు కూల్చారు. ఖచ్చితమైన ప్రకటన చేయాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే పై ఉందని అన్నారు.ఈ ఘటనపై ఎమ్మెల్యే బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రజల ఆత్మగౌరవం దెబ్బతీసేలా ప్రవర్తించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక చౌరస్తా, గాంధీ నగర్ ఎన్టీసీసీ ఏరియాలో చిరు వ్యాపారుల దుకాణాలను కూల్చివేసి వారిని రోడ్డున పడేశారని



సింగరేణి ఆధ్వర్యంలో నిర్మాణం చేస్తున్న దుకాణాలు చిరువ్యాపారులకు ఉచితంగా అప్పగించాలని డిమాండ్ చేశారు.చిరు వ్యాపారులు ఎన్నో ఎళ్లుగా ఇక్కడ దుకణాలు పెట్టునుని జీవిస్తున్నారని కుల్చివేతలతో వారు అర్థికంగా నష్టపోయారని వారికి నష్ట పరిహారం అందించాలన్నారు. రామగుండం నియోజకవర్గం లోని చిరు వ్యాపారులకు అందరికీ అండగా బీఆర్ఎస్ పార్టీ నిలుస్తుందన్నారు.ఈ విలేఖరుల సమావేశం లో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు గోపు అయులయ్య యాదవ్, బోడ్డు రవీందర్, కల్వచర్ల కృష్ణవేణీ, గాధం విజయ, బాదె అంజలి, జనగామ కవిత, సరోజిని, మేతుకు దేవరాజ్, నూతి తిరుపతి, అచ్చే వేణు జక్కుల తిరుపతి, పిల్లి రమేష్, చల్లా రవీందర్ రెడ్డి, బుర్రి వెంకటేష్ దొమ్మేటి వాసు అర్శనపల్లి శ్రీనివాస్ ,సట్టు శ్రీనివాస్, యాసర్ల తిమ్మెతి కిరన్ జీ చింటూ రాములు ఆవునూరి వెంకటేష్, ముద్దసాని సంధ్యా రెడ్డి గుర్రం పద్మ, శాంత లక్ష్మి కనకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# కార్మిక సమస్యల పరిష్కారంకై ఐక్యఉద్యమానికి సిద్ధం

**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** సింగరేణి కొత్తగనులు ఇవ్వకుండా,ఉన్న బావులను అమ్మకాలకు పెడుతూ సింగరేణికి మనుగడ లేకుండా చేస్తున్న మోడి ప్రభుత్వ విధానాల వల్ల పెనుప్రమాదం నెలకొందని మరోవైపు యాజమాన్యం కార్మికుల ఉద్యోగాలను తొలగించేందుకు 150.మస్టర్ల పేరుతో,నిర్బంధ సర్కులర్ల పేరుతో కార్మికులను ఇబ్బందు లకు గురిచేస్తుందని బొగ్గు గనుల అమ్మకాలకు వ్యతి రేకంగా,సింగరేణి పరి రక్షణ నూతన గనులు,కార్మిక సమస్యల పరిష్కా రాలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని సింగరేణిని పరిరక్షణకై ఉద్యో



గాలు, నిర్బంధ సర్కులర్ రద్దుకు ఉద్యమానికి సిద్ధం కావాలని సింగరేణి కార్మికుల కు వివిధ కార్మిక సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. గోదావరిఖని సిరి ఫంక్షన్ హాల్ లో మాదాసి రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన కార్మిక సంఘాల సమావేశంలో మాదాసి రామ్మూర్తి(టిజిబి కేఎస్)తుమ్మల రాజిరెడ్డి (సిఐటియు) జే.సీతారామయ్య(ఐ ఎఫ్ టీ యు) కామేరా గట్టయ్య(టిఎస్యుఎస్) మనిరాంసింగ్ (టిఎన్టియుసి)కే. విశ్వనాధ్ (ఐఎఫ్టియు) పోచమల్లు(ఎఐఎఫ్టియు) మహేందర్(ఎస్ జీ కే ఎస్) సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ... సింగరేణి యాజమాన్యం నిర్బంధపు సర్కిలర్లు ప్రయోగిస్తుందని ఎ పద్ధతిలోనైనా. పెద్ద సంఖ్యలో కార్మికులను ఇంటికి పంపించాలని చూస్తుందని వేధింపులు,నిర్బంధ చర్యలను ప్రయోగిస్తుంద నివిమర్శించారు. బిఐఎఫ్ ఆర్ లోకి వెళ్లిన సింగరేణి సంస్థను కార్మికులు రేయంబగళ్ళు శ్రమించి రక్తతర్పణతో ప్రాణాలర్పించి గత 28 సంవత్సరాలుగా లాభాలబాటలో నడిపిస్తున్నారని తెలిపారు. సింగరేణిలో కొత్త బావులకు అనుమతించకుండా ఉన్న బావులను వేలం పాటల ద్వారా ప్రైవేట్ సంస్థలకు అప్పగించేం దుకు మోడీ ప్రభుత్వం పూనుకుందని విమర్శించారు.సింగరేణి సంస్థను కాపాడుకు నేందుకు కార్మికులు కార్మిక సంఘాలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు విజ్ఞప్తి చేశారు. సింగరేణి మనుగడను కాపాడు కోకుంటే బొగ్గుబావుల అమ్మకంతో సింగరేణి సంస్థకు మరణ శాసనం రాసినట్లు అవుతుంద ని వారు స్పష్టం చేశారు. 25.11.25న సింగరేణి పరిరక్షణ ఉద్యమ రూపకల్పన.కార్మిక సంఘాల ఐక్య సమావేశంలో బొగ్గగనుల అమ్మకానికి వ్యతిరేకంగా నూతనబావుల సాధనకోసం కార్మికులను ఇంటికి పంపించే నిర్బంధ పద్ధతులకు వ్యతిరేకంగా కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యచరణ చేసేందుకు,డిమాండ్స్ రూపొందించి కార్యచరణ ప్రకటించేందుకు ఈనెల 25న గోదావరిఖనిలో మరో సారి సమావేశాన్ని జరుపుకోవాలని నిర్ణయం చేయడం జరిగింది. గుర్తింపు సంఘం ఏఐటీయూ సీ,ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీ యూసీలను ఐక్య ఉద్యమంలో భాగస్వాములను చేసేందుకు మరోసారి ప్రయత్నంచేయాలని కార్మిక సంఘాల నిర్ణయం చేయడం జరిగింది. ఈ సమావేశంలో కార్మిక సంఘాల జే ఏ సీ. నాయకులు ఐ కృష్ణ,రాజమౌళి, నీరటి రాజయ్య, రాములు, నిమ్మకాయల ఏడుకొండలు, నరేష్, దామోదర్ రెడ్డి, వెంకటస్వామి కొండి శ్రీనివాస్ కుమారస్వామి, రత్న కుమార్ రాజేశం,లక్ష్మణ్, సంజీవ్ ఎంఏబేగ్ రాయపోచం రాంచందర్. తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.ఐ.సి కి ఎన్నికైన దుర్గం మహేశ్వరి

**సన్మానించిన విద్యా జాయింట్ డైరెక్టర్,**

**కెప్టెన్ డి. ఎస్. ఆర్. రాజేంద్ర సింగ్.**



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని** నవంబర్ నెల 22 వ. తేది నుండి 28 వరకు గుజరాత్ రాష్ట్రంలోని అహమదాబాద్ లో నిర్వహించే ఏడు (07) రోజుల నేషనల్ ఇంటిగ్రీషన్ క్యాంప్ (జాతీయ సమైక్యత శిబిరం) కు ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బి. కాం. (సిఏ) తృతీయ సంవత్సరం చదువుతున్న ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్ దుర్గం మహేశ్వరి కోసం కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జై కిషన్ ఓఝా అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ కళాశాల విద్యా జాయింట్ డైరెక్టర్ (మల్టీ జోన్ కెప్టెన్ ఆచార్య డి.ఎస్ ఆర్. రాజేంద్ర సింగ్ అధ్యాపకులను, అధ్యాపకేతర సిబ్బంది ని మరియు ఎన్. ఎస్. ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ... అధ్యాపకులు అనునిత్యం విద్యార్థులకు మార్గదర్శనం చేస్తూ అవసరమైన సూచనలు, సలహాలు అందిస్తూ ముందుకు నడిపించి ప్రయోజకులైన భావి భారత పౌరులుగా తీర్చి దిద్దాలని సూచించారు. విద్యార్థులకు తరగతి గదిలో చదువుతో పాటు మైదానంలో ఆటలు, వేదికలపై సాంస్కృతిక కార్యక్రమాలు, సమాజంలో సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొని మానసిక వికాసాన్ని, ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. వీటికి తోడు ఎన్. ఎస్. ఎస్ ఎన్. సీ. సీ లో చేరి సర్వతోముఖాభివృద్ధి సాధించాలని అభిలషించారు. ఎన్. ఎస్. ఎస్ వాలంటీర్లు మరియు ఎన్. సీ. సీ క్యాడెట్స్ స్పెషల్ క్యాంప్, నేషనల్ ఇంటిగ్రీషన్ క్యాంప్, ప్రీ ఆర్. డీ. సీ క్యాంప్ మరియు రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొనే సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగం సంపాదించాలని సూసించారు.ఈ సంవత్సరం శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో ని ఎన్. ఎస్. ఎస్ వింగ్ నుండి గుజరాత్ రాష్ట్రంలోని అహమదాబాద్ లో నిర్వహించే ఏడు రోజుల ఎన్. ఐ. సీ కి ఎన్నికైన ఇద్దరు వాలంటీర్లలో దుర్గం మహేశ్వరి ఒకరవడం ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో చదువుకునే విద్యార్థులకు కలిగే అరుదైన గౌరవం (ప్రత్యేక అవకాశం) గా భావించాలని ప్రిన్సిపల్ ఆచార్య జై కిషన్ ఓఝా అన్నారు. వైస్ ప్రిన్సిపల్ మరియు ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ ఏ సాంబశివ రావు మాట్లాడుతూ...రెండు స్పెషల్ క్యాంపులు అన్ని రకాల ఎన్. ఎస్. ఎస్ యాక్టివిటీస్ లో పాల్గొని నిజాయితీ, నిబద్ధత, అంకితభావం, సేవా తత్పరతను చాటుకున్న దుర్గం మహేశ్వరి కి ఎన్.ఐ.సీ లో పాల్గొనే సువర్ణ అవకాశం కల్పించిన శాతవాహన విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.మనోహర్ కి, ప్రిన్సిపల్ ఆచార్య జై కిషన్ ఓఝా కి, తోటి ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు డా.నరేష్ ,డా. కిరణ్మయికి ధన్యవాదాలు తెలియజేసారు. ఈ సందర్భంగా దుర్గం మహేశ్వరి మాట్లాడుతూ - ఎన్. ఎస్. ఎస్ వలన నాలో ధైర్యం- స్థైర్యం సాహసం, మానసిక సామర్థ్యం పెరిగిందని, క్రమశిక్షణ అలవడిందని అన్నది. ఎన్.ఎస్.ఎస్ లో చేరడం వలన నాకు ఈ రోజు ఈ అరుదైన గుర్తింపు లభించిందని,ఇందుకోసం నన్ను సన్మానించి ఆశీర్వదించిన జాయింట్ డైరెక్టర్ ఆచార్య డీ. ఎస్. ఆర్ రాజేంద్ర సింగ్ కి, ప్రిన్సిపల్ సార్ కి, ఎన్నిక చేసిన విశ్వవిద్యాలయం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా మనోహర్ కి, నన్ను ప్రోత్సహిస్తున్న మా ప్రోగ్రాం ఓఫీసర్లకు, తోటి వాలంటీర్లకు ధన్యవాదాలు తెలియజేసింది. తదనంతరం జాయింట్ డైరెక్టర్ కెప్టెన్ ప్రొఫెసర్ డి ఎస్ ఆర్ రాజేంద్ర సింగ్ , దుర్గం మహేశ్వరి చేతుల మీదుగా కమ్యునల్ హార్మోనీ వీక్ పోస్టర్ ను ఆవిష్కరిపజేశారు.ఎన్. ఐ. సి కి సెలెక్ట్ అయినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందన పూర్వకంగా ఒక మొక్కను అందించి, శాల్వాతో ఘనంగా సన్మానించారు.

## ప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా మృతుని కుటుంబానికి చేయూత

ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలంలోని వెంకటాపూర్ తండా గ్రామపంచాయతీకి చెందిన మూడవ లక్య నాయక్ గత వారం రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ తెల్లవారుజామున ఉస్మానియా హాస్పిటల్ లో మరణించడం జరిగింది . ఈ విషయం ఉప్పల వెంకటేష్ ప్రధాన అనుచరుడు చీపిరి శ్రీశైలం ద్వారా తెలుసుకున్నా మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యాదగిరి, మహేందర్, సురేష్, మహేష్, మాజీ ఉపసర్పంచ్ రాజు నాయక్ ,రవి, రమేష్, చందు, శ్రీధర్, వినోద్, కృష్ణ,

## యువత ప్రజాసేవలో ముందుండాలి

**అగ్నిధార న్యూస్ కమన్పూర్** కమాన్‌పూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్ కుమార్, ఆధ్వర్యంలో కమాన్‌పూర్ మండలానికి చెందిన నూతన యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుల బృందం మండల ఎస్సై కొట్టే ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భనలో భాగంగా, ఎస్సై కి శాలువా కప్పి సత్కారం చేశారు గ్రామ స్థాయిలో యూత్ కాంగ్రెస్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు, యువత సమస్యలు, ప్రజా భద్రత అంశాలు, భవిష్యత్తులో మండలంలో అమలు చేయనున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రమైన చర్చ జరిగింది.నూతన గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజలకు సేవ చేయుటలో పోలీసు శాఖతో సమన్వయం కొనసాగిస్తూ, గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడటానికి తాము సహకారం అందిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు.

కమాన్ పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు: చిగురు రవీందర్
జూలపల్లి: గడ్డం,రాజమహేందర్
పెంచికల్ పేట: లింగాల,రాజేందర్
రొంపికుంట: గుమ్మడి రాజ్ కుమార్
సిద్దిపల్లి: బంగారి మహేష్
పేరేపల్లి: కలవేన రమేష్
గొల్లపల్లి: నాగపురి అజయ్
నాగారం: బూస నరేష్
గుండారం: వడ్లకొండ అభిరామ్ పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లను కడుపులో పెట్టుకొని సాదుకుంటా

**హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆటో డ్రైవర్ల కుటుంబాలకు చేయూత**



**అగ్ని ధార న్యూస్ ,(రామగుండం):** స్థానిక రామగుండం కార్పొరేషన్ పరిధిలోని సీతా నగర్ లో నివాసం ఉంటున్న అస్లాం తన ఇంటి ముందున్న ఆటో ప్రమాదవశాత్తు అగ్ని తో దగ్ధం చేయడంతో జీవనోపాధిని కోల్పోయిన అస్లాం వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు హరీష్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాలహరీష్ రెడ్డి 10000 ఆటో డ్రైవర్ అస్లాం వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.... అనంతరం వారు మాట్లాడుతూ.... రామగుండం నియోజకవర్గం పరిధిలోని ఆటో డ్రైవర్లకు ఆపదలు వస్తే కడుపులో పెట్టి కాపాడుకుంటా అంటున్నారు అంటున్నారు రెండు రోజుల క్రితం కోల్పోయిన అస్లాం బాధతో విలపిస్తూ ఇంటి వద్ద ఉండగా అతని స్నేహితుడు వాళ్ళ హరీష్ రెడ్డికి తెలియపరచగా హరీష్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని వారి బాగోగులు తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కుటుంబాలనుఆదుకోవడం కోసం నెలకు 12,000 ఇచ్చి వారికి తోచిన విధంగా ఆదుకుంటామని హామీ ఇచ్చి రెండేళ్లు గడిచినప్పటికీ కూడా ఆ హామీని ఎంతవరకు నెరవేర్చకపోవడంతో చాలామంది ఆటో గిరాకీ లేక ఇబ్బందులు పడుతూ కుటుంబాలను పోషించలేని పరిస్థితి ఏర్పడుతుందని ఈ నేపథ్యంలో అస్లాం తన జీవనోపాధిగా ఉన్న ఆటో దగ్ధం కావడంతో నిస్సహాయ స్థితిలో ఉండగా అతనిపరిస్థితిని తెలుసుకొని వ్యాల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి తోచిన విధంగా ఆదుకోవడం జరిగింది అలాగే ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేసినప్పుడు ఈ కార్పొరేషన్ పరిధిలో ఉండే ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఆపదలు వచ్చినా హాని జరిగినా అకాల మరణం పొందిన హరీష్ రెడ్డి ఫౌండేషన్ నుండి 10000 ఆర్థిక సాయం చేస్తానని ఆనాడు మాట ఇవ్వడం జరిగింది ఇప్పటివరకు దాదాపు పది మంది వరకు ఈ ఫౌండేషన్ ద్వారా మనం తోచిన విధంగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేసే ఆదుకుంటున్నానని దీన్ని ఆటో డ్రైవర్ అందరు కూడా సహృదయంతో స్వీకరించినందుకు వారి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ పాలకులు మర్చిపోయిన ఈ ప్రాంతంలో ఉండే ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఆపదలు వచ్చినా ఇబ్బంది ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డ వారిని నాకు తోచిన విధంగా నా ఫౌండేషన్ ద్వారా కడుపులో పెట్టి కాపాడుకుంటానని వారి హరీష్ రెడ్డి తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎండి జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, మెరుగు చంద్రమౌళి, కృష్ణ స్వామి, బూరుగు వంశీకృష్ణ, నడిపెల్లి సాయి, బోట్ల పోషం, ఆటో యూనియన్ నాయకులు కడారి శ్రీహరి, అనూ భయ్, ఎలకపల్లి అంజయ్య, మధు, బండి రాజు, మైనార్టీ నాయకులు ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రజా టాయిలెట్స్ పరిశుభ్రం



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** వరల్డ్ టాయిలెట్ డే పురస్కరించుకొని నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా గురువారం రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో ఐ డి ఎస్ ఎం టి షాపింగ్ కాంప్లెక్స్ వెనుక ఉన్న ప్రజా మరుగుదొడ్డి ఆవరణ పరిశుభ్రం చేశారు. స్వశక్తి మహిళలు మెప్మా సిబ్బంది అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాన్ని పరిశుభ్రం చేసి ముగ్గులతో అందంగా అలంకరించారు. ప్రభుత్వ బాలికల ఉన్నత పాటశాల విద్యార్థులు కూడా సహకరించారు. రామగుండం నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి శానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం సంపత్ శానిటరీ జవాన్లు అశోక్ దయానంద్ మెప్మా సి ఓ శమంత ఎకో వారియర్స్ ప్రతినిధి కరుణాకర్ వార్డు అధికారి ఆర్ పి తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్యూరిఫైయర్ ఓనర్స్ అండ్ టెక్నీషియన్స్ సమావేశం

**ఇంటికి వచ్చిన టెక్నిషియన్స్ ను ఐడి కార్డు అడగాలని ప్రజలకు విజ్ఞప్తి చేసిన అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తోడేటి శంకర్ గౌడ్**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** వాటర్ ప్యూరిఫైయర్ అసోసియేషన్ జిల్లా సమావేశం గోదావరిఖనిలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్ హాజరై మాట్లాడుతూ..జిల్లా ఆర్వో ఫిల్టర్లు కస్టమర్లకు విజ్ఞప్తి వాటర్ ప్యూరిఫైయర్ కస్టమర్లకు టెక్నిషియన్స్ వచ్చినప్పుడు ఎవరైనా గాని మీ అసోసియేషన్ తరపున ఐడెంటి కార్డు ఉందా అని అడగండి ఎందుకంటే పని రాని వాళ్ళు వచ్చి దాని గురించి తెలవని వాళ్ళు వచ్చి ఫ్రిడ్జ్ రిపేర్ వాళ్ళు కూలర్ రిపేర్ వాళ్ళు మోటార్ రిపేర్ వాళ్లు దాని విషయం తెలవని వాళ్ళు వచ్చి కూడా రిపేరు చేసి డూప్లికేట్ లు సామాన్లు వేసి ఎక్కువ రేటు తీసుకొని కస్టమర్లను మోసం చేస్తున్నారనేది మా దృష్టికి వచ్చింది కాబట్టి పెద్దపల్లి డిస్టిక్ పరిధిలో మా అసోసియేషన్ ఉన్నందున మీకు పరిచయం ఉన్న వ్యక్తులు కావచ్చు పరిచయం లేని వ్యక్తులు కావచ్చు రిపేర్ చేస్తామని వస్తే తప్పకుండా మీ ఐడెంటి కార్డు ఉందా అసలు అని అడగండి కాబట్టి టి డి ఎస్ కంట్రోల్ తో చెక్ చేసుకోవాలి టిడిఎస్ కంట్రోల్ 50 నుండి 100 బిలో ఉండాలి 50 కన్నా తక్కువ ఉండొద్దు 100 కన్నా ఎక్కువ ఉండదుఆ వాటర్ ని తాగాలి ఒరిజినల్ టెక్నీషియన్ అయితే మీకు అన్ని వివరాలు చెప్తాడు డూప్లికేట్ అయితే దాటేస్తాడు కాబట్టి వాటర్ ప్యూరిఫైయర్ ఫిల్టర్ ఉన్న వాళ్ళందరూ కస్టమర్లు తప్పకుండా మీకు ఇబ్బంది అయినట్లయితే మమ్మలను సంప్రదించండి తప్పకుండా ఐడెంటి కార్డు ఉన్నవాళ్లు టెక్నీషియన్స్ గా గుర్తింపబడ్డది ఐడెంటి కార్డు లేని వాళ్లను మీరు రిపేరు చేసుకోవద్దు ఫిల్టర్లు పెట్టుకోవద్దు పని రాని వాళ్ళు చాలామంది మోసం చేయడానికి తిరుగుతున్నారు ఇది పెద్దపల్లి డిస్ట్రిక్ట్ ఆరో ఫిల్టర్ ఉన్నవాళ్లు గమనించాలని అసోసియేషన్ తరపున విజ్ఞప్తి చేస్తుమన్నామన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తోడేటి శంకర్ గౌడ్, సోమవారం రాజ కుమారు జైన్, సెక్రెటరీ శ్యామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ సుంకరి రమేష్, సందీప్ రెడ్డి, రాజబాబు కవటం నరేష్, ప్రమోద్ కుమార్,దినేష్ గౌడ్, మెంబర్ డి శ్రీకాంత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**అగ్నిధార న్యూస్ కమన్పూర్** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ ఈర్ల సురేందర్ స్వరూప కుమారుడు ఈర్ల విశ్వతేజ ఇటీవల మరణించగా విశ్వతేజ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్ పూలమాల వేసి నివాళులర్పించి స్వరూప- సురేందర్ కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు రంగు సత్యనారాయణ, సయ్యద్ ఇక్బాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫీక్ గడప కృష్ణ మూర్తి,భూంపెల్లి రాజయ్య, మల్యాల తిరుపతి, కుక్క రవి,మల్యాల మహేష్ గౌడ్, మీరాజ్ అహ్మద్ ఖాన్, మహమ్మద్ రఫీక్ సోహెల్, చాట్ల గట్టయ్య,చాట్ల రాయమల్లు తదితరులు పాల్గొని ఈర్ల విశ్వతేజ కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు.

## అనిల్ అంబానీకి మరో భారీ షాక్..



ప్రముఖ పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ గ్రూప్‌నకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరో గట్టి షాక్ ఇచ్చింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద కొనసాగుతున్న దర్యాప్తులో భాగంగా, తాజాగా రూ.1400 కోట్ల విలువైన ఆస్తులను ప్రొవిజనల్‌గా అటాచ్ చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటివరకు జప్తు చేసిన మొత్తం ఆస్తుల విలువ సుమారు రూ.9000 కోట్లకు చేరినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈడీ తాజాగా జప్తు చేసిన ఆస్తులు నవీ ముంబై, చెన్నై, పూణె, భువనేశ్వర్‌లలో ఉన్నట్లు సమాచారం. అనిల్ అంబానీ నేతృత్వంలోని కంపెనీలలో జరిగిన ఆర్థిక అవకతవకలపై ఈడీ కొంతకాలంగా విచారణ జరుపుతోంది. ఈ దర్యాప్తులో భాగంగానే తాజా చర్యలు తీసుకున్నారు. ఇదే కేసులో గతంలో ఈడీ సుమారు రూ.7500 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదనంగా మరో రూ.1400 కోట్ల ఆస్తులను జప్తు చేయడంతో దర్యాప్తు మరింత ముమ్మరమైనట్లు స్పష్టమవుతోంది. ఈ కేసులో విచారణ ఇంకా కొనసాగుతోందని, జప్తు చేసిన ఆస్తుల స్వరూపం, అక్రమ లావాదేవీలతో వాటికున్న సంబంధాలపై త్వరలో మరిన్ని వివరాలు వెల్లడించే అవకాశం ఉందని ఈడీ వర్గాలు పేర్కొన్నాయి.

## ఎఐతో అన్ని కంపెనీలపై ప్రభావం

కృత్రిమ మేధ (ఎఐ) విస్ఫోటనం చెందితే దాని ప్రభావం అన్ని కంపెనీలపై పడుతుందని గూగుల్ సంస్థకు చెందిన ఆల్ఫాబెట్ సిఇఒ సుందర్ పిచాయ్ హెచ్చరించారు. ప్రస్తుతం కొనసాగుతోన్న ఎఐ బూమ్‌లో హేతుబద్ధత లేదని.. అయిన ప్పటికీ రంగంలో పెట్టుబడులు పెరుగుతు న్నాయన్నారు. వాస్తవానికి ఎ కంపెనీ కూడా ఎఐ ప్రభావానికి లోనుకాకుండా ఉండలేదన్నారు. ఆ జాబితాలో తాము కూడా ఉంటామన్నారు. ఎఐ ద్వార సేకరించే సమాచారాన్ని గుడ్డిగా నమ్మవద్దని పిచారు సూచించారు. ఎఐ మోడల్స్ లోనూ పొరపాట్లు జరుగుతున్నాయన్నారు. కచ్చితమైన సమాచారాన్ని ఇచ్చేందుకు చాలా వర్క్ చేస్తున్నామన్నారు. కానీ ప్రస్తుతం ఉన్న ఏఐ విధానాలతో సమస్యలు వచ్చే అవకాశాలు కూడా ఉన్నాయ న్నారు. గూగుల్ ఎఐ తాజా మోడల్ జెమిని 3.0 కోసం టెకీ ప్రపంచం ఎదురు చూస్తోం దన్నారు. ఎఐ సెక్యూర్టీ గురించి కూడా పెట్టుబడి పెంచినట్లు పిచాయ్ తెలిపారు. ఏదైనా ఇమేజ్ ఏఐ ద్వారా వచ్చిందా లేదా అని తెలుసు కోవడానికి ఓపెన్ సోర్స్ టెక్నాలజీ అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొన్నారు.

# టీడబ్ల్యూజేఎఫ్ తో బసవపున్నయ్యకు సంబంధం లేదు

**-ఫెడరేషన్ నుంచి అతన్ని తొలగించాం**

**-ఫెడరేషన్ పేరుతో కార్యకలాపాలు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు**

**అగ్నిధార న్యూస్ హైదరాబాద్ జిల్లా:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్)తో బసవపున్నయ్య అనే వ్యక్తికి ఎలాంటి సంబంధం లేదని, సంఘ వ్యతిరేక చర్యలకు పాల్పడినందున ఆయనను ఫెడరేషన్ నుంచి తొలగించడం జరిగిందని ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షు, రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. ఈనెల 15న హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో దాదాపు 30 జిల్లాల నుంచి 130 మంది రాష్ట్ర ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు,రాష్ట్ర కౌన్సిల్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు, సంఘం వ్యవస్థాపక సభ్యులు హాజరయ్యారని, ఈ సమావేశంలో బసవపున్నయ్యను ఫెడరేషన్ నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదించారని ఆయన తెలిపారు. గురువారం హైదరాబాద్ లోని ఎస్ ఎస్ ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఫెడరేషన్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, కన్వీనింగ్ కమిటీ కో-కన్వీనర్లు వల్లాల జగన్, బండి విజయ్ కుమార్, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు ఎం. పద్మనాభ రావులతో కలిసి పలు విషయాలను వెల్లడించారు. గత పదేళ్లుగా సంఘానికి వచ్చిన సభ్యత్వ రుసుము ఎంతో చెప్పకుండా, డైరీ, మ్యాగజిన్ ద్వారా వచ్చిన ఆదాయం లెక్కలు చూపకుండా, జిల్లాల మహాసభలు జరపకుండా అడ్డుకుంటూ సంఘాన్ని విచ్చినం చేస్తున్న బసవ పున్నయ్య ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దుచేసి ఆయనను ఫెడరేషన్ నుండి తొలగించినట్లు తెలిపారు. ఇక నుంచి టీడబ్ల్యూజేఎఫ్ కు బసవపున్నయ్యకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఇటీవల రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో ఏకగ్రీవ ఆమోదంతో ఏర్పడిన ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ అనుమతి లేకుండా బసవపున్నయ్య గానీ, ఇతరులు గానీ ఫెడరేషన్ పేరుతో ఎలాంటి కార్యక్రమాలు, కార్యకలాపాలు నిర్వహించరాదని అన్నారు. అంతేకాకుండా రాష్ట్ర కమిటీ రద్దయిందని, మళ్ళీ రాష్ట్ర మహాసభ జరిగేంత వరకు రాష్ట్ర కార్యవర్గం ఉండదని,ఎవరికీ ఎలాంటి పదవులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. సంఘం కార్యకలాపాలు అనగా జిల్లా, రాష్ట్ర స్థాయిలో సభ్యత్వ నమోదు, మహాసభలు, ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర కన్వీనింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర కమిటీ రద్దయినప్పటికీ కొందరు తమ పదవులను ఇంకా వాడుకుంటూ, టీడబ్ల్యూజేఎఫ్ పేరుతో కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలుస్తుందని, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఫెడరేషన్ పేరుతో కార్యక్రమాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకునే బాధ్యతలు రాష్ట్ర కన్వీనింగ్ కమిటీకి అప్పగించడం జరిగిందని, అదే విధంగా ఇటీవల పలు జిల్లాల్లో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు, వ్యవస్థాపక సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన జిల్లా మహాసభల్లో ఎన్నికైన జిల్లా కమిటీలన్నీ యధావిధిగా కొనసాగుతాయని రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం ప్రకటించిందని మామిడి సోమయ్య తెలిపారు. ఫెడరేషన్ సభ్యులు, ఇతర జర్నలిస్టులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఫెడరేషన్ సంఘానికి ఇంకా తానే ప్రధాన కార్యదర్శినంటూ తిరుగుతున్న బసవపున్నయ్య చెప్పే మాయ మాటలు నమ్మి జర్నలిస్టులు మోసపోవద్దని




సూచించారు. ఆయన నిర్వహించే కార్యక్రమాలు కేవలం ఆయన పనిచేస్తున్న నవతెలంగాణ పత్రికకు సంబంధించినవి మాత్రమేనని, ఫెడరేషన్ కు ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. ఫెడరేషన్ ను కేవలం నవతెలంగాణ పత్రిక జర్నలిస్టులకే పరిమితం చేసి, ఆ పత్రిక ప్లాంట్ యూనియన్ గా మార్చి తన సొంతం చేసుకోవాలని చూస్తున్నారని,ఈ కుట్రలను ఫెడరేషన్ సభ్యులంతా తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సంఘం నుంచి బహిష్కరణకు గురైన బసవపున్నయ్య,పిల్లి రాంచందర్ లు రేపు రాష్ట్రవ్యాపితంగా కలెక్టర్లకు వినతి పత్రాలు ఇచ్చే కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం చట్టవిరుద్ధమని అన్నారు. కేవలం తమ ఉనికిని చాటుకునేందుకు బసవపున్నయ్య వేరు కుంపటి పెట్టి సంఘాన్ని విచ్చిన్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఆయన చేస్తున్న కార్యక్రమాలకు గానీ, సమావేశాలకు గానీ టీడబ్ల్యూజేఎఫ్ కు సంబంధం లేదని, సంఘం సభ్యులు ఎవరు కూడా ఆయన సొంత కార్యక్రమాలకు వెళ్ళవద్దని మామిడి సోమయ్య కోరారు.

# ఐక్యఉద్యమానికి సిద్ధం కావాలి

**8 కార్మిక సంఘాల నేతల పిలుపు.**

**అగ్నిధార న్యూస్, (రామగుండం):** సింగరేణి కొత్తగనులు ఇవ్వకుండా,ఉన్న బావులను అమ్మకాలకు పెడుతూ సింగరేణికి మనుగడ లేకుండా చేస్తున్న మోడి ప్రభుత్వ విధానాల వల్ల పెనుప్రమాదం నెలకొంద ని మరోవైపు యాజమాన్యం కార్మికుల ఉద్యోగాలను తొలగించేందుకు 150.మస్టర్ల పేరుతో,నిర్బంధ సర్కులర్ల పేరుతో కార్మికులను ఇబ్బందు లకు గురిచేస్తుందని బొగ్గ గనుల అమ్మకాలకు వ్యతి రేకంగా,సింగరేణి పరిరక్షణ నూతన గనులు,కార్మిక సమస్యల పరిష్కారాలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాల్సిన అవసరం ఉందని సింగరేణిని పరిరక్షణకై ఉద్యోగా లు, నిర్బంధ సర్కులర్ రద్దుకు ఉద్యమానికి సిద్ధం కావాలని సింగరేణి కార్మికుల కు వివిధ కార్మిక సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు.గోదావరిఖని సిరి ఫంక్షన్ హాల్ లో మాదాసి రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన కార్మిక సంఘాల సమావేశంలో మాదాసి రామ్మూర్తి(టిజిబి కేఎస్)తుమ్మల రాజిరెడ్డి (సిఐటియు)జే.సీతారామయ్య(ఐ ఎఫ్ టీ యు) కామేరా గట్టయ్య (టి ఎస్ యు ఏస్)మని రాంసింగ్(టిఎన్టియుసి)కె. విశ్వనాథ్ (ఐఎఫ్టియు) పోచమల్లు(ఎఐఎఫ్టియు) మహేందర్(ఎస్ జీ కే ఎస్) సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం నిర్బంధపు సర్క్యులర్లు ప్రయోగిస్తుందని ఎ పద్ధతిలో నైనా. పెద్ద సంఖ్యలో కార్మికులను ఇంటికి పంపించాలని చూస్తుందని వేధింపులు,నిర్బంధ చర్యలను ప్రయోగిస్తుందని విమర్శించారు బిఐఎఫ్ ఆర్ లోకి వెళ్లిన సింగరేణి సంస్థను కార్మికులు రేయంబగళ్ళు శ్రమించి రక్తతర్పణతో ప్రాణాలర్పించి గత 28 సంవత్సరాలుగా లాభాల బాటలో నడిపిస్తున్నారని తెలిపారు. సింగరేణిలో కొత్త బావులకుఅనుమతించకుండా ఉన్న బావులను



వేలం పాటల ద్వారా ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు మోడీ ప్రభుత్వం పూనుకుందని విమర్శించారు.సింగరేణి సంస్థ ను కాపాడుకునేందుకు కార్మికులు,కార్మిక సంఘాలు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు విజ్ఞప్తి చేశారు. సింగరేణి మనుగడను కాపాడు కోకుంటే బొగ్గుబావులఅమ్మకంతో సింగరేణి సంస్థకు మరణ శాసనం రాసినట్లు అవుతుందని వారు స్పష్టం చేశారు

### ఈ నెల సింగరేణి పరిరక్షణ ఉద్యమ రూపకల్పన.

కార్మిక సంఘాల ఐక్య సమావేశంలో బొగ్గుగనుల అమ్మకానికి వ్యతిరేకంగా నూతనబావుల సాధనకోసం కార్మికులను ఇంటికి పంపించే నిర్బంధ పద్ధతులకు వ్యతిరేకంగా కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యచరణ చేసేందుకు,డిమాండ్స్ రూపొందించి కార్యచరణ ప్రకటించేందుకు ఈనెల 25న గోదావరిఖనిలో మరో సారి సమావేశాన్ని జరుపుకోవాలని నిర్ణయం చేయడం జరిగింది. గుర్తింపు సంఘం ఏఐటీయూ సీ,ప్రాతినిధ్య సంఘం ఐఎన్టీ యూసీలను ఐక్య ఉద్యమంలో భాగస్వాములను చేసేందుకు మరోసారి ప్రయత్నంచేయాలని కార్మిక సంఘాల నిర్ణయం చేయడం జరిగింది. ఈ సమావేశంలో కార్మిక సంఘాల జే ఏ సీ. నాయకులు ఐ కృష్ణ,రాజమౌళి, నీరటి రాజయ్య, జీ రాములు, నిమ్మకాయల ఏడుకొండలు, ఈ నరేష్, దామోదర్ రెడ్డి, వెంకటస్వామి,కొండి శ్రీనివాస్,కుమారస్వామి, రత్న కుమార్, ఐ రాజేశం,డి లక్ష్మణ్, ఏ సంజీవ్,ఎం ఏ బేగ్, రాయపోచం,బి రాంచందర్. తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆటో డ్రైవర్లను అదుకుంటాము

**- ఫౌండేషన్ ద్వారా ఆటో డ్రైవర్ల కుటుంబాలకు చేయూత**

**అగ్నిధార గోదావరిఖని టౌన్ నవంబర్:20** గోదావరిఖని రామగుండం కార్పొరేషన్ పరిధిలోని మల్లికార్జున నగర్ లో నివాసం ఉంటున్న అస్లాం తన ఇంటి ముందున్న ఆటో ప్రమాదవశాత్తు అగ్ని తో దగ్ధం చేయడంతో జీవనోపాధిని కోల్పోయిన అస్లాం వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు హరీష్ రెడ్డి ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాలహరీష్ రెడ్డి చేతుల మీదుగా 10000 ఆటో డ్రైవర్ అస్లాం కు అందజేశారు అనంతరం వారు మాట్లాడుతూ.రామగుండం నియోజకవర్గం పరిధిలోని ఆటో డ్రైవర్లకు ఆపదలు వస్తే కడుపులో పెట్టి కాపాడుకుంటాం రెండు రోజుల క్రితం కోల్పోయిన అస్లాం బాధతో విలపిస్తూ ఇంటి వద్ద ఉండగా అతని స్నేహితుడు వాళ్ళ హరీష్ రెడ్డికి తెలియపరచగా హరీష్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని వారి బాగోగులు తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కుటుంబాలనుఆదుకోవడం కోసం నెలకు 12,000 ఇచ్చి వారికి తోచిన విధంగా ఆదుకుంటామని హామీ ఇచ్చి రెండేళ్లు గడిచినప్పటికీ కూడా ఆ హామీని ఎంతవరకు నెరవేర్చకపోవడంతో బాధాకరమని చాలామంది ఆటో గిరాకీ లేక ఇబ్బందులు పడుతూ కుటుంబాలను పోషించలేని పరిస్థితి ఏర్పడుతుందని ఈ నేపథ్యంలో అస్లాం తన జీవనోపాధిగా ఉన్న ఆటో దగ్ధం కావడంతో నిస్సహాయ స్థితిలో ఉండగా అతనిపరిస్థితిని తెలుసుకొని వ్యాల హరీష్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసి తోచిన విధంగా ఆదుకోవడం జరిగింది అలాగే ఈ ఫౌండేషన్ ఏర్పాటు



చేసినప్పుడు ఈ కార్పొరేషన్ పరిధిలో ఉండే ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఆపదలు వచ్చినా హాని జరిగినా అకాల మరణం పొందిన హరీష్ రెడ్డి ఫౌండేషన్ నుండి 10000 ఆర్థిక సాయం చేస్తానని ఆనాడు మాట ఇవ్వడం జరిగింది ఇప్పటివరకు దాదాపు పది మంది వరకు ఈ ఫౌండేషన్ ద్వారా మనం తోచిన విధంగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేసే ఆదుకుంటున్నానని దీన్ని ఆటో డ్రైవర్ అందరు కూడా సహృదయంతో స్వీకరించినందుకు వారి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ పాలకులు మర్చిపోయిన ఈ ప్రాంతంలో ఉండే ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఆపదలు వచ్చినా ఇబ్బంది ఆర్థిక ఇబ్బందులు ఏర్పడ్డ వారిని నాకు తోచిన విధంగా నా ఫౌండేషన్ ద్వారా కడుపులో పెట్టి కాపాడుకుంటానని వారి హరీష్ రెడ్డి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎండి జాహిద్ పాషా, పోలాడి శ్రీనివాసరావు, మెరుగు చంద్రమౌళి, కృష్ణ స్వామి, బూరుగు వంశీకృష్ణ, నడిపెల్లి సాయి, బోట్ల పోషం, ఆటో యూనియన్ నాయకులు కదారి శ్రీహరి, అనూ భయ్, ఎలకపల్లి అంజయ్య, మధు, బండి రాజు, మైనార్టీ నాయకులు ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సంజయ్ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకోవాలి

**లేదా పార్టీకి రాజీనామా చేయాలి**

**బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**



**జగిత్యాల :** జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకోవాలి లేదా పార్టీకి రాజీనామా చేయాలని జగిత్యాల బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు,కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత -సురేష్ డిమాండ్ చేశారు.గురువారం జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈసందర్భంగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ ఇటీవల జగిత్యాల నియోజకవర్గం బీర్పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త నారపాక రవీందర్ స్థానిక శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ కీ బిఆర్ఎస్ కండువా కప్పడానికి ప్రయత్నిస్తే పోలీస్ వారు అరెస్ట్ చేయడాన్ని ఖండించారు.ఎమ్మెల్యే సంజయ్ పార్టీ మారలేదని మీరు అంటారు.. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదంటారు... పార్టీ మారకపోతే బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నంటూ. మా పార్టీ కార్యకర్తలతో తిరుగు ఏవరిని మోసం చేస్తున్నారన్నారు.మీ ముఖ్యమంత్రి అబద్దాల పుట్ట ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్న విషయం అందరికి తెలుసు... తెలంగాణ సాధించిన కేసీఆర్ ని నోటికొచ్చిన మాటలు మాట్లాడటం... ప్రజలను రెచ్చగొట్టి జూబ్లీహిల్స్ గెలిచినట్లు, అమలు కానీ హామీలు... ప్రజలను మోసం చేస్తూ గెలుస్తున్నారని ఆరోపించారు.కేసీఆర్ హయాంలో తెలంగాణ ఎలా ఉండేది.. ఇప్పుడు ఎలా ఉంది ఒక సారి ఆలోచించండి.. ఎన్ని రోజులు మోసపోతారని... గ్రామ పంచాయతీ ఎన్నికలు వస్తున్నాయిని.. కాంగ్రెస్ పార్టీ మళ్ళీ మోసం చేస్తుందన్నారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీ మారలేదు అంటున్నారు కాబట్టి ఇప్పుడే జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి రావాలని మీకు కండువా కప్పడానికి సిద్ధంగా ఉన్నామని మా సవాల్ ని స్వీకరించి ఎమ్మెల్యే కు కొరారు. ఆనంతరందావ వసంత -సురేష్ మాట్లాడుతూ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ ద్వారా గెలిచి కాంగ్రెస్ పార్టీ లో చేరి అనర్హత వేటు పడుతుందని.. నేను కాంగ్రెస్ లో చేరలేదు సభ్యత్వం తీసుకోలేదని.. బిఆర్ఎస్ పార్టీ లోనే ఉన్నానని అంటున్నారని ఆరోపించారు.. బిఆర్ఎస్ పార్టీ మీటింగ్ లకు ఎమ్మెల్యే రావాలని, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుస్తే మీ ఆధ్వర్యంలో మీ అనుచరులు గెలుపు సంబరాలు ఎందుకు జరుపుకున్నారని ప్రశ్నించారు.ప్రజలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్నారని.. మీరు బిఆర్ఎస్ పార్టీ లోనే ఉన్నట్లయితే పార్టీ కార్యాలయానికి కు రావాలన్నారు.తాళ్ల ధర్మారం లో నారపాక రవీందర్ ను బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకోవాలని కోరిననీదుకు పోలీస్ నిర్భందాన్ని దావా వసంత ఖండించారు..మేము ఎమ్మెల్యే సంజయ్ కు సవాల్ విసురుతున్నామని మీరు వచ్చి కండువా కప్పుకోవాలని లేదంటే వెంటనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్లు దేవేందర్ నాయక్, అవారి శివాకేసరి బాబు, మాజీ పీఏసీఎస్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, అర్బన్, రూరల్ అధ్యక్షులు తుమ్మ గంగాధర్,ఆయిల్నేని ఆనంద్ రావు, నాయకులు ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు, నీలి ప్రతాప్, హరీష్ కల్లూరి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలి

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**ఇందిరమ్మ ఇండ్లు ప్రొసీడింగ్ పత్రాల అందజేసిన నర్సింగరావు**



**కోరుట్ల :** ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని ,నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమ అవుతాయనికోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు.గురువారం పట్టణంలోని సినారె భవన్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు హజరై మండలానికి సంబంధించిన 40 ఇందిరమ్మ ఇండ్లను ఇందిరమ్మ ఇండ్ల కమిటీల ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగాజువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమ ఆవుతాయని నిర్మాణాలు త్వరగా చేపట్టాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతంలో కోరుట్ల పట్టణానికి 500 ఇండ్లు కోరుట్ల మండలానికి 502 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గతంలో ఇంటి నిర్మాణాలు చేపట్టుకోవడానికి ఎవరు ముందుకు వచ్చేవారు కారని ఇప్పుడు ఇంటి నిర్మాణాలు చేపట్టుకున్న వారి ఖాతాలో డబ్బులు జమవడంతో ప్రతి ఒక్కరు ముందుకు వస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో కేవలం బిఆర్ఎస్ పార్టీ వారికే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేశారని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందజేస్తున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కోరుట్ల నియోజకవర్గానికి కేవలం 600 డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేశారని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నియోజకవర్గానికి ఇప్పటికే 3,500 ఇందిరమ్మ ఇండ్ల ప్రొస్టింగ్ పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. గతంలో స్వర్గీయ మాజీమంత్రి జువ్వాడి రత్నాకర్ రావు పట్టణంలో సుమారు 4,500 ఇందిరమ్మ ఇండ్లను అందజేసిన విషయాన్ని జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదని మళ్లీ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందని కావున ప్రొసిడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ నూతన రేషన్ కార్డుల మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష నేతలు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వచ్చిన హామీలను నెరవేర్చలేదంటూ అసత్యపు ప్రచారం చేపట్టిన ఇటీవల జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపే ఎందుకు నిదర్శనం అన్నారు. గురువారం రోజున పత్రాలు తీసుకున్న వారిలో ఎవరు ఇంటి నిర్మాణం త్వరగా చేపడితే వారికి ఆడబిడ్డ కట్నంగా 10116 రూపాయలు అందజేస్తానని జువ్వాడి నర్సింగరావు తెలిపారు. బుధవారం ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం జరిగిందని నియోజకవర్గంలోని లబ్ధిదారులు అందరికీ చీరల పంపిణీ చేపడతామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ సెల్ ఉపాధ్యక్షులు శశిధర్ రెడ్డి, వాసిద్, లింబాద్రి శంకర్ గౌడ్, నర్సయ్య నవీన్ రెడ్డి, రాకేష్ రెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కోరుట్ల ఎస్ఐ చిరంజీవి**

**పోలీస్ కళ బృందం చే అవగాహన సదస్సు**

**కోరుట్ల :** సైబర్ మోసగాళ్ల వలలో పడకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరుట్ల ఎస్సై చిరంజీవి సూచించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మండలంలోని మోహన్ రావు పేట గ్రామంలో పోలీస్ కళాబృందం సభ్యులతో సైబర్ క్రైమ్,గంజాయి నిర్మూలన,మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ల మోసాలు, సైబర్ మోసాలు,నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సు లో ఎస్ఐ చిరంజీవి పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ మధ్య కాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి పిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోందని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించలని గ్రామ స్థులను కోరారు. తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు.గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనం చేసుకొవద్దని, నేరరహిత గ్రామాలుగా చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచిం చారు. మంత్రాలు, తత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు, గ్రామస్థులు ప్రజలు, యువకులు పాల్గొన్నారు.



## మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మీద రాజకీయ కక్ష సాధింపు

**మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి మరో చిల్లర డ్రామాకు ప్రయత్నిస్తున్నాడు ఇది ప్రజలు గమనిస్తున్నారు.కేటీఆర్పై ఏసీబీ విచారణకు గవర్నర్ అనుమతి ఇవ్వడంపై స్పందించిన హరీష్ రావు.రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి రేవంత్ రెడ్డి ప్రశ్నించే గొంతులను నొక్కే ప్రయత్నం చేస్తున్నాడు.ఫార్ములా ఈ రేస్ పూర్తి పారదర్శకతతో జరిగింది దీనిపై కేసు పెట్టి కాంగ్రెస్ సర్కార్ రెండేళ్లుగా కోడిగుడ్డు పై ఈకలు పీకుతుంది.హైదరాబాద్ బ్రాండ్ ఇమేజీని పెంచిన కేటీఆర్పై అక్రమ కేసులు బనాయించి ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి పెట్టుకున్నాడు.కేటీఆర్కు బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుంది రేవంత్ రెడ్డి దుర్మార్గ వైఖరిని న్యాయపరంగా ఎదుర్కొంటాం హరీష్ రావు అన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్పై టెన్త్ క్లాస్ పేపర్ లీకేజీ కేసు

కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్ :** కేంద్ర మంత్రి బండి సంజయ్ పై టెన్త్ క్లాస్ పేపర్ లీకేజీ కేసు ను హైకోర్టు కొట్టివేసింది. పూర్తి నిరాధారమైన కేసుగా తోసిపుచ్చింది. ఉదయం 9 గంటలకు హిందీ పరీక్ష అయితే..అర్ధరాత్రి పోలీసులు బండి సంజయ్ పై కేసు పెట్టి అరెస్ట్ చేసారు. అపపుఉ దాదాపు రెండు గంటలపాటు పోలీసులు, కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగింది. మరుసటి బండి సంజయ్ అత్తమ్మ కర్మకాండ కార్యక్రమాలున్నాయని చెప్పినా వినలేదని బండి సంజయ్ ఆరోపించారు. ఎంపీ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడని కూడా చూడకుండా అమానుషంగా వ్యవహరించారని అన్నారు. ఆర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు కరీంనగర్, సిద్ధిపేట, వరంగల్ జిల్లాల్లోని అనేక పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పారని అన్నారు. ఈ నేపథ్యంలో పార్టీ కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కు దిగారు. తరువాత పోలీసులు అయనను బొమ్మల రామారం పోలీస్ స్టేషన్ లో ఉంచారు. బండి సంజయ్ అక్రమ అరెస్ట్ పై అప్పట్లోనే అమిత్ షా, నడ్డా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు.హైకోర్టు తీర్పు నేపథ్యంలో బీజేపీ శ్రేణులు సంబురాలు జరిపారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బండి సంజయ్ పై ద్వేషంతో అకారణంగా కేసులు పెట్టి వేధించింది. హైకోర్టు తీర్పు బీఆర్ఎస్ కు చెంప పెట్టని పార్టీ నేతలు అన్నారు. .

## ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య 100వ జన్మదినం శుభాకాంక్షలు

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**హైదరాబాద్ :** ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య 100వ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. విద్యానగర్లోని చుక్కారామయ్య నివాసానికి వెళ్ళిన కేటీఆర్.. శాలువాతో సత్కరించారు. విద్యా ప్రదాత, తెలంగాణ పోరాటంలో, రాజకీయాల్లో దిక్సూచిగా తనదైన పాత్ర పోషించిన ఆయన 100వ జన్మదిన వేడుకలు జరుపుకోవడం మనందరికి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థుల భవితను తీర్చిదిద్దిన వ్యక్తి రామయ్య అన్నారు. ఐఐటీ అనగానే గుర్తుకొచ్చే తొలి పేరు, విద్య అంటే గుర్తుకొచ్చే మార్గదర్శి, సేవ అంటే గుర్తుకొచ్చే స్ఫూర్తి అంతా చుక్కా రామయ్యదే అని పేర్కొన్నారు.వేలాదిమంది విద్యార్థులను ఐఐటీ వంటి ఉన్నత విద్యా సంస్థలకు పంపి దేశానికి అద్భుతమైన సేవ చేసిన గొప్ప విద్యావేత్త అన్నారు. విద్యారంగానికి ఆయన చేసిన సేవలు అపారమైనవని, ఉన్నతమైన విద్యను గ్రామీణ విద్యార్థులకు చేరవేసిన గొప్ప కృషికి ఆయన నిలువెత్తు సాక్ష్యమని ప్రశంసించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఐఐటీ పూర్తి చేసి ప్రపంచ దేశాల్లో స్థిరపడడానికి కారణం చుక్క రామయ్య అని కొనియాడారు. ఆయన ఆరోగ్యంగా, సుదీర్ఘకాలం జీవించాలని ఆకాంక్షించారు. కేటీఆర్తోపాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి , కాలేరు వెంకటేష్, ముఠాగోపాల్ చుక్క రామయ్యకు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## దేశ వ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ అంశంపై నిర్ణయం తీసుకుంటాం

**కేంద్ర ఆహారం, ప్రజా పంపిణీ, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి**

**హైదరాబాద్ :** దేశంలో ఎక్కడాలేని విధంగా తెలంగాణలో రేషన్ షాపుల ద్వారా వినియోగదారులకు సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వివరించారు. హైదరాబాద్ నగరానికి వచ్చిన కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి గురువారం ఉదయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రజలకు సన్నబియ్యం పంపిణీ అంశంపై వివరించారు. ప్రజలు తినే బియ్యం సరఫరా చేసినప్పుడే ఆ సంక్షేమ పథకం ఉద్దేశం నెరవేరుతుందని అన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్నట్టుగా దేశ వ్యాప్తంగా వినియోగదారులకు సన్నబియ్యం పంపిణీ చేసే అంశాన్ని కేంద్రం పరిశీలించాలని సెంట్రల్ మినిస్టర్ కు ముఖ్యమంత్రి సూచించారు. ఈ విషయంలో అవసరమైతే సమగ్రంగా అధ్యయనం చేసి తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. పూర్తి స్థాయి అధ్యయనం జరిపిన తరువాత దేశ వ్యాప్తంగా సన్నబియ్యం పంపిణీ అంశంపై నిర్ణయం తీసుకుంటామని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి తెలిపారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తోంది

**బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు**

**హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నించే వారి గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తోందని బిఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ రాజకీయకక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ట అని అన్నారు. ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో కెటిఆర్ ను ఎసిబి విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతించడంపై హరీశ్ రావు స్పందించారు. ప్రతిపక్ష నేతలను వేధించడమే సిఎం రేవంత్ రెడ్డి పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెంచిన కెటిఆర్ అక్రమ కేసులు పెట్టారని, స్థానిక ఎన్నికల్లో రాజకీయలబ్ది కోసం చిల్లర డ్రామాలు చేస్తున్నారని మండిపడ్డారు. కెటిఆర్ కు బిఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని హరీశ్ రావు పేర్కొన్నారు.

## సర్పంచ్ ఎన్నికలు జరపకపోవడం వల్ల వల్లకాడులుగా మారిన గ్రామాలు

**కరీంనగర్ :** సర్పంచ్ ఎన్నికలు జరపకపోవడం వల్ల గ్రామాలు వల్లకాడులుగా మారాయని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ తెలిపారు. బల్బులు పెట్టే వాళ్ళు లేరని, మురికి కాలువలు సాఫ్ చేసేవారు లేరని విమర్శించారు. గురువారం ఈటల మీడియాతో మాట్లాడారు. ప్రజల అవసరాలను పట్టించుకునే నాథుడే లేడని, 15 ఫైనాన్స్ కమిషన్ నిధులు, ఫర్ క్యాపిటా నిధులు ఎన్నికలు జరగకుంటే రావు అని, అవి వస్తేనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. రెండేళ్లుగా అభివృద్ధి కుంటుపడిందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తు ఉండదని, గ్రామాల్లో ఉండి ప్రజలకు సేవ చేసి సమస్యలను పరిష్కరిస్తానని విశ్వాసం కల్పించే వారిని ఎన్నుకుంటారని తెలియజేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కువ మందిని గెలిపించడానికి బిజెపి నాయకుడిగా తన ప్రయత్నం చేస్తున్నానని, బిల్లులు రాక సర్పంచులు, ఉపసర్పంచ్లు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, బకాయిలన్నీ వెంటనే చెల్లించి పోటీ చేసే వారిలో విశ్వాసాన్ని నెలకొల్పాలని ఈటల డిమాండ్ చేశారు. మా నాయకుల మధ్య విభేదాలు ఉన్నాయనేది కొన్ని ఛానెల్స్, యూ ట్యూబ్ చానల్స్, సోషల్ మీడియా సృష్టిస్తున్నాయని మండిపడ్డారు.

## యాక్షన్ అవతార్‌లో నాగచైతన్య.. ఎన్‌సీ 24 బీటీఎస్ వీడియో చూస్తే గూస్‌బంప్స్ అంతే..!



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగ చైతన్య ప్రస్తుతం విరూపాక్ష డైరెక్టర్ కార్తీక్ వర్మ దండుతో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఎన్‌సీ 24 ప్రాజెక్టుగా వస్తోన్న ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం మైథలాజికల్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ చిత్రానికి సంబంధించి ఆసక్తికర వార్తను షేర్ చేశారు మేకర్స్. ఎన్‌సీ 24 బీటీఎస్ మేకింగ్ వీడియోను విడుదల చేస్తూ.. ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను నవంబర్ 23న లాంచ్ చేస్తున్నట్టు ప్రకటించారు. నాగచైనత్య కెరీర్‌లో ఇదివరకెన్నడూ చేయని స్టంట్స్ చేయబోతున్నాడని బీటీఎస్ వీడియో చెప్పేస్తుంది. ఈ సినిమా కోసం కథలో చాలా కీలకమైన రంగురంగుల కోటను భారీ బడ్జెట్‌తో ప్రత్యేకంగా నిర్మించినట్టు అర్థమవుతోంది. ఈ కోట సినిమాకే హైలెట్‌గా నిలువబోతున్నట్టు విజువల్స్ చెబుతున్నాయి.

## గ్లామర్ క్వీన్ ట్రెడిషనల్ లుక్



ప్రస్తుతం సోషల్ మీడియాలో హీరోయిన్స్ ఎక్కువగా యాక్టివ్ గా ఉంటున్నారు. సినిమా అప్డేట్స్ షేర్ చేస్తుంటారు. అలాగే రోజూ క్రేజీ క్రేజీ ఫోటోషూట్లతో రచ్చ చేస్తుంటారు. గ్లామర్ మోడ్రన్ లుక్ లో అరాచకం సృష్టించడమే కాదు.. అప్పుడప్పుడు ట్రెడిషనల్ లుక్ లోనూ కట్టిపడేస్తుంటారు. తాజాగా ఓ బ్యూటీ లేటేస్ట్ ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఎంతోమంది హీరోయిన్స్ వస్తుంటారు. ఒకటి రెండు చిత్రాలతోనే స్టార్ డమ్ సంపాదించుకున్న తారలు ఉన్నారు. మరికొందరు తొలి సినిమాతోనే భారీ డిజాస్టర్ ఖాతాలో వేసుకుంటారు. దీంతో ఆ తర్వాత ఊహించని విధంగా తెలుగు చిత్రాలకు దూరమవుతుంటారు. హిందీ, కన్నడ, మలయాళీ భాషలకు చెందిన అమ్మాయిలు తెలుగులో కథానాయికలుగా దూసుకుపోతుంటారు. పైన ఫోటోలో రాజకుమారిలా ముస్తాబైన ఈ హీరోయిన్ తెలుగు సినిమాతోనే నటిగా తెరంగేట్రం చేసింది. కానీ అందం, అభినయంతో మెప్పించినప్పటికీ అదృష్టం మాత్రం కలిసిరాలేదు. ఆమె నటించిన తొలి చిత్రం అట్టర్ ఫ్లాప్ అయ్యింది. దీంతో బాలీవుడ్ షిఫ్ట్ అయిన ఈ అమ్మడు .. అక్కడే బ్యాక్ టూ బ్యాక్ సినిమాల్లో నటిస్తూ స్టార్ డమ్ సంపాదించుకుంది. ఈ అమ్మడు కుర్రవాళ్ల హాట్ ఫేవరేట్. తెలుగులో కేవలం రెండు సినిమాల్లో నటించింది. ఫస్ట్ మూవీ అట్టర్ ఫ్లాప్ కాగా.. సెకండ్ మూవీ బ్లాక్ బస్టర్ హిట్టయ్యింది. అయినప్పటికీ తెలుగులో ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.3 కోట్ల వరకు వసూలు చేస్తుంది. పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ మరెవరో కాదు.. బీటౌన్ బ్యూటీ దిశా పటానీ. తెలుగులో లోఫర్ సినిమాతో నటిగా తెరంగేట్రం చేసింది. వరుణ్ తేజ్ నటించిన ఈ మూవీ అంతగా ఆకట్టుకోలేదు. దీంతో హిందీలో వరుస సినిమాలు చేస్తూ అక్కడే బిజీ అయ్యింది. చాలా కాలం తర్వాత ప్రభాస్ జోడిగా కల్కి చిత్రంలో నటించింది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయిన సంగతి తెలిసిందే. కల్కి సినిమా దాదాపు 1000 కోట్లకు పైగా వసూలు చేసింది. ఇటీవల సూర్య జోడిగా కంగువ చిత్రంలో కనిపించింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ అమ్మడు చీరకట్టులో మరింత అందంగా మెరిచింది.

## రచయిత హత్య నేపథ్యంలో అర్జున్ సర్జా 'మఫ్టీ పోలీస్'

ఐశ్వర్యా రాజేశ్ లీడ్ రోల్స్‌లో నటించిన తమిళ చిత్రం 'తీయవర్ కులై నడుంగ'. ఈ పోలీస్ ఇన్వెస్టిగేషన్ మూవీ తెలుగులో 'మఫ్టీ ?ోలీస్' టైటిల్‌తో రేపు రిలీజ్ కానుంది. దినేష్ లక్ష్మణన్ దర్శకత్వంలో రూ?ందిన ఈ చిత్రాన్ని తెలుగులో శ్రీలక్ష్మిజ్యోతి క్రియేషన్స్ ద్వారా ఏఎన్ బాలాజీ విడుదల చేస్తున్నారు. "ఒక రచయిత హత్య నేపథ్యంలో పోలీస్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రూపొందింది. ఇటీవలి కాలంలో కొందరు పిల్లలకు ఇబ్బందిగా మారిన ఆటిజం వ్యాధి గురించి కూడా ఈ సినిమాలో చర్చించడం జరిగింది. తమిళంతోపాటు తెలుగులోనూ ఈ చిత్రం మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది" అని చెప్పారు ఏఎన్ బాలాజీ.





## ఆ విమర్శలు చాలా వేదనకు గురిచేస్తున్నాయి: కయాదు లోహర్



నటీనటులు ప్రశంసలనే కాదు విమర్శలను ఎదుర్కోక తప్పదు. అలా అభినందనలకు ఉప్పొంగేవారు, విమర్శలను మాత్రం తట్టుకోలేరు. ఇది వాస్తవం. ఇప్పుడు నటి కయాదు లోహర్ పరిస్థితి కూడా ఇలాంటిదే. 2021లో కథానాయకిగా ఎంట్రీ ఇచ్చిన ఈ అమ్మడు కన్నడం, మలయాళం, తెలుగు, మరాఠీ, బెంగాలీ భాషల్లో నటిస్తూ పాన్ ఇండియా నాయకిగా పేరు తెచ్చుకుంటున్నారు. అయితే తమిళంలో నటించిన డ్రాగన్ చిత్రానికి ముందు ఈ భామకు అంత పేరు లేదు. ఎప్పుడైతే ప్రదీప్ రంగనాథ్‌తో డ్రాగన్ చిత్రంలో నటించారో అప్పటి నుంచి ఒక్క సారిగా స్టార్ హీరోయిన్ స్థాయికి చేరుకున్నారు. ప్రస్తుతం తమిళం, తెలుగు, మలయాళం, కన్నడం భాషల్లో నటిస్తూ బిజీగా ఉన్నారు. కాగా ఇటీవల ఒక నటి బరువుపై జరిగిన చర్చలో తలదూర్చిన కయా దు లోహర్‌పై కూడా విమర్శలు రావడం మొదలెట్టాయి. దీంతో తనను టార్గెట్ చేస్తున్నారని ఈ అమ్మడు వాపోతున్నారు. దీని గురించి కయాదు లోహర్ ఓ యూట్యూట్ ఛానల్‌కు ఇచ్చిన భేటీలో తన గురించి జరుగుతున్న విమర్శలు చాలా వేదనకు గురి చేస్తున్నాయని పేర్కొన్నారు. ఒక సంప్రదాయబద్దమైన కుటుంబం నుంచి వచ్చిన అమ్మాయిని తానని అన్నారు. తన గురించి వెనుక విమర్శించినా బాధపడకపోయినా అది తనను వేధిస్తూనే ఉంటుందన్నారు. అసలు తనను ఎందుకు టార్గెట్ చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. కాగా ప్రస్తుతం ఈ భామ తమిళంలో నటుడు అధర్వకు జంటగా నటిస్తున్న ఇదయం మురళి అనే చిత్రం త్వరలో తెరపైకి రావడానికి సిద్ధం అవుతోంది. అదే విధంగా జీవీ ప్రకాశ్‌కు జంటగా ఆమ్మార్టల్ అనే చిత్రం నిర్మాణ దశలో ఉంది. కాగా నటుడు శింబు సరసన ఒక చిత్రంలో నటించనున్నారు.అదే విధంగా నటుడు దనుష్‌కు జంటగా నటించనున్న చిత్రానికి లబ్బర్ బంతు చిత్రం ఫేమ్ తమిళరసన్ పచ్చముత్తు దర్శకత్వం వహించనున్నారు. వీటితో పాటూ కన్నడం, తెలుగు, మలయాళం భాషల్లోనూ ఒక్కో చిత్రంలో నటిస్తున్నారు.

## సినిమాలో ఆంధ్ర కింగ్ నేను కాదు.. ఉపేంద్ర షాకింగ్ ట్విస్ట్



టాలీవుడ్ ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని హీరోగా నటిస్తోన్న చిత్రం 'ఆంధ్ర కింగ్ తాలూకా' 'మిస్‌శెట్టి మిస్టర్ పొలిశెట్టి' ఫేం మహేష్‌బాబు దర్శకత్వం వహిస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఉపేంద్ర ఈ మూవీలో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇప్పటికే టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో రామ్ టాప్ హీరో ఆంధ్ర కింగ్ సూర్యకుమార్ అభిమానిగా కనిపించనున్నాడు. ఈ చిత్రం నవంబర్ 27న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో రామ్ అండ్ ఉపేంద్ర టీం ప్రమోషనల్ ఇంటర్వ్యూలతో బిజీగా ఉంది.రియల్ ఆంధ్ర కింగ్ ఎవరనే దానిపై వస్తున్న పుకార్లపై ఉపేంద్ర స్పష్టత ఇచ్చాడు. 'ఆంధ్ర కింగ్ నేను కాదు. రామ్ పోతినేని కూడా కాదు. సినిమాలో మరో వ్యక్తి ఉన్నాడు అతడే నిజమైన ఆంధ్ర కింగ్..' అని చెప్పాడు ఉపేంద్ర. సినిమాలో ఆంధ్ర కింగ్ అంటే ఉపేంద్రనే అని ఇప్పటిదాకా ఫిక్సయిన వారికి.. ఈ కన్నడ స్టార్ యాక్టర్ చేసిన తాజా కామెంట్స్ క్యూరియాసిటీని పెంచేస్తున్నాయి. ఇంతకీ ఆ మూడో వ్యక్తి ఎవరని తెగ ఆలోచించడం మొదలుపెట్టేశారు నెటిజన్లు, మూవీ లవర్స్. ఇంతకీ ఆ వ్యక్తి ఎవరనేది మాత్రం సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ ట్విస్ట్‌తో మేకర్స్ సినిమాపై మరింత అంచనాలు పెంచేస్తున్నారు. ఈ చిత్రంలో సూర్యకుమార్ అభిమాని పాత్రలో రామ్ నయా అవతార్‌లో కనిపించబోతున్నట్టు విజువల్స్ క్లారిటీ ఇచ్చేశాయి. ఈ మూవీలో రావు రమేష్, మురళీశర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వివేక్-మెర్విన్ మ్యూజిక్ అందిస్తున్నారు. మైవత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు.



## ఓటీటీకి తెలుగు ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ సిరీస్.. ఎక్కడ చూడాలంటే?

ఓటీటీ ప్రియులను అలరించేందుకు మరో సరికొత్త ఇన్వెస్టిగేటివ్ క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ వచ్చేస్తోంది. టాలీవుడ్‌లో తెరకెక్కించిన సస్పెన్స్ థ్రిల్లర్ సిరీస్ ధూల్‌పేట్ పోలీస్ స్టేషన్. ఈ వెబ్ సిరీస్‌కు జస్విని దర్శకత్వం వహించారు. తాజాగా ఈ సిరీస్ స్ట్రీమింగ్ తేదీని మేకర్స్ రివీల్ చేశారు. ధూల్‌పేట్ పోలీస్ స్టేషన్ సిరీస్ వచ్చేనెల 5 నుంచి ప్రముఖ ఓటీటీ ఆహాలో స్ట్రీమింగ్ చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. అయితే ప్రతి శుక్రవారం కొత్త ఎపిసోడ్ ప్రసారం కానుందని తెలిపారు. తెలుగుతో పాటు తమిళంలోనూ అందుబాటులో ఉండనుంది. కాగా.. ఈ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్‌లో అశ్విన్, శ్రీతు, గురు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇటీవలే ఫస్ట్ లుక్ టీజర్‌ను మేకర్స్ రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ టీజర్ చూస్తే ధూల్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే హత్యల నేపథ్యంలో తెరకెక్కించినట్లు తెలుస్తోంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com